
మీ ...
విజయభాను

# విజయభాను

హైదరాబాద్, సోమవారం 07-08-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 326 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కేంద్ర నిర్ణయం
# మార్చుకోవాలి

- లేకుంటే ఇక న్యాయపోరాటమే
- జీఎస్టీ కౌన్సిల్ తీరుపై సీఎం కేసీఆర్ ఆగ్రహం
- ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు
- కొనసాగుతున్న ప్రాజెక్టులపై పన్ను భారం వద్దు
- ఐదు శాతం పన్నునే కొనసాగించాలన్న కేటీఆర్



న్యూఢిల్లీ: కొత్త పన్ను వ్యవస్థ ఉనికిలోకి రాకపూర్వమే ప్రారంభమైన రాష్ట్ర ప్రాజెక్టులకు జీఎస్టీ వర్తింపజేయడంపై తెలంగాణ ప్రభుత్వం న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నది. ప్రస్తుత ఐదు శాతం పన్నును కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నా కేవలం 12% శ్లాబులోకి మార్చేందుకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించడంపై సీఎం కే చంద్రశేఖర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ విషయంలో ప్రధానికి సీఎం లేఖ రాయనున్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగించే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రోడ్ల నిర్మాణం తదితర పథకాలపై జీఎస్టీ పేరుతో 18% పన్నును విధించడం సహేతుకం కాదని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తున్న సంగతి తెలిసిందే.

సీఎం కేసీఆర్ నుంచి ఆర్థికమంత్రి ఈటల రాజేందర్, మున్సిపల్, ఐటీ మంత్రి కే తారకరామారావు, టీఆర్‌ఎస్ ఎంపీల వరకు అందరు అనేకమార్లు జీఎస్టీ విషయంలో ఆర్థిక మంత్రి తరువాయి 2లో

# భారత్ ఘన విజయం



### ఇండియాదే సిరీస్

శ్రీలంకను వాళ్ల గడ్డపై వరుసగా రెండో టెస్ట్ సిరీస్‌లోనూ ఓడించింది టీమిండియా. 22 ఏళ్ల తర్వాత 2015లో తొలిసారి విరాట్ సారథ్యంలోని ఇండియన్ టీమే సిరీస్ గెలవగా.. తాజాగా మరోసారి ఆ విజయాన్ని రిపీట్ చేసింది.

వార్త 8వ పేజీలో

# పాదయాత్రకు బ్రేక్

- ముద్రగడ యాత్రను పోలీసులు అడ్డుకున్నారు
- నోటికి నల్ల వస్త్రాలతో వినూత్న నిరసన



కిర్లంపూడి: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులు మరోసారి అడ్డుకున్నారు. ఇంటి నుంచి అనుచరులతో గేటు వద్దకు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ముద్రగడ, ఆయన అనుచరులు నోటికి నల్ల వస్త్రాలు కట్టుకుని నిరసన తెలిపారు. ముద్రగడకు మద్దతుగా భారీ సంఖ్యలో మద్దతుదారులు ఆయన ఇంటికి తరలివస్తున్నారు. గత నెల 26న పద్మనాభం చేపట్టిన పాద తరువాయి 2లో



## ఇంతటి దారుణానికి ఎవరూ సాహసించరు

**రాజేష్ కుటుంబానికి అరుణ్ జైట్లీ పరామర్శ**

తిరువనంతపురం : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్యకర్తలపై కేరళలో జరుగుతున్న హింసాకాండను బీజేపీ అగ్ర నేత, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తీవ్రంగా ఖండించారు. దేశానికి శత్రువైనా ఇంతటి దారుణాలకు తెగించడని వ్యాఖ్యానించారు. గత నెల 29న హత్యకు గురైన తరువాయి 2లో



## లోక్‌సభ సభ్యత్వానికి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా

లక్నో: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారంనాడు ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఆదిత్యనాథ్ యూపీలోని గోరఖ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1998లో ఆయన మొదటిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి తరువాయి 2లో

# మర్యాద పాటించండి

**హైకోర్టుకు వెళ్లాలంటే జీన్స్, చెక్స్ షర్ట్‌లు ధరించరాదు**

**కక్షిదారులకు డ్రెస్‌కోడ్**

న్యూఢిల్లీ : కక్షిదారులు మర్యాద పాటించాలని హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. విచారణకు హాజరయ్యే ప్రభుత్వాధికారులకు డ్రెస్ కోడ్‌ను నిర్దేశించింది. కక్షిదారులు తగిన దుస్తులను ధరించి కోర్టుకు హాజరైనపుడు మాత్రమే

తరువాయి 2లో




## వారం రోజుల్లో అందుబాటులోకి మదర్ మిల్క్ బ్యాంక్

రెడ్‌హిల్స్: యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సేవా సంస్థ, ధాత్రి మదర్ మిల్క్ బ్యాంక్, డాక్టర్ ఫర్ సేవల ఆధ్వర్యంలో నగరంలోని చారిత్రక నిలోఫర్ ఆసుపత్రిలో అమ్మపాల విశిష్టతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్ కంపెనీల్లోని ఉద్యోగులంతా వాలంటీర్లుగా బృందాలుగా ఏర్పడి ఆసుపత్రిలోని ఆయా వార్డులో ఉన్న బాలింతలను కలిసి అమ్మపాలు బిడ్డకు ఎంత శ్రేయస్కారమో తెలియజేశారు. వారం రోజుల్లో యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్ ఫర్ సేవాల ఆధ్వర్యంలో ధాత్రి మదర్ మిల్క్ బ్యాంక్‌ను ప్రారంభించనున్నట్లుగా ఆస్పత్రిలోని నియోనటలాజీ విభాగాధిపతి డాక్టర్ హిమబిందు తెలిపారు. ఆసుపత్రుల్లో రక్తనిధి కేంద్రం తరహాలోనే తల్లిపాల కేంద్రాన్ని నిలోఫర్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమ ఆసుపత్రికి బయట నుంచి శిశువులు చికిత్స నిమిత్తం వస్తుంటారు. వారి కడుపు నింపడానికి ఈ మిల్క్ బ్యాంక్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ధాత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంతోష్‌కుమార్ తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



డ్రెస్ మార్చుకుని రారా!! హైకోర్టుకు ఇలా వెళితే ఒప్పుకోరు. డ్రెస్‌కోడ్ పెట్టారు తెలీదా!!

## విద్యుత్తు శాఖలో నిర్మాణ రంగ కార్మికులను
# విలీనం చేయండి

**భాజపా శాసనసభాపక్ష నేత కిషన్ రెడ్డి**

పంజాగుట్ట: రాష్ట్ర విద్యుత్తు శాఖలో పని చేసే నిర్మాణ రంగ కార్మికులను ఆ శాఖలో విలీనం చేయాలని పలు సంఘాల ఆధ్వర్యంలో భాజపా శాసనసభాపక్ష నేత కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్తు సౌధలో టీజీ జెన్‌కో సీజీఎం శ్రీనివాస్‌రావుకు వినతి ఇచ్చారు. ఈ రంగ కార్మికులూ 20 ఏళ్లుగా పని చేస్తున్నారని వివరించారు.

ఈ కార్మికులనూ పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్‌రావు, కార్యదర్శి పోతు రమేష్, బీఎంఎస్, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు కొద్ది సేపు గేట్ వద్ద నిరసన తెలిపారు.



# నిజాయతీ.. మా రీతి!



బెంగళూరు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ నేతల పాత కేసుల్ని తిరగదోడితే రాజకీయంగా ఎదుర్కొం టామని భాజపా రాష్ట్రాధ్యక్షుడు యడ్యూరప్ప ప్రకటించారు. ఆయన బెంగళూరులో మాధ్యమ ప్రతినిధులతో మాట్లాడారు. మేమంతా నిజాయతీ పరులం. అవనీతికి అతీతులం. అన్ని వ్యాజ్యాల్ని న్యాయస్థానాల్లోనూ విజయాన్ని సాధించాంఅని పేర్కొన్నారు. మతం పేరిట రాజకీయాల్ని సాగిస్తే సహించేది లేదన్నారు. ఇందిరా గాంధీ క్యాంటీన్ నిర్మాణం కోసం పాత గుడిని కూలదోసేందుకు ప్రయత్నించారు. వీరశైవ-లింగాయత వేర్వేరంటూ వీర శైవుల్ని రెండుగా విడగొట్టేందుకు మంత్రుల్ని ఉసి గొల్పారు అంటూ నిందించారు. గుజరాత్ వరద బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లిన రాహుల్ గాంధీపై రాళ్లు రువ్వటాన్ని ఖండించారు. ఇలాంటివి పునరావృతం కారాదని ఆశించారు. ఇలాంటి దాడులకు ఎవ్వరు పాల్పడినా నేరమేనన్నారు. ఎండి పోయిన 1500 చెరువుల్లో భవనాలు కట్టేందుకు, ఇతర అవసరాలకు వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే అడ్డుకుంటామని చెప్పారు. ఆదాయపు పన్ను శాఖ దాడికి గురయిన మంత్రి శివకుమార్‌కు ఆ కేసుల్ని ఎదిరించే శక్తి సామర్థ్యాలున్నాయని ఒక ప్రశ్నకు బదులుగా తెలిపారు. ఆ దాడి శాసనం ప్రకారమే తప్ప రాజకీయ దురుద్దేశంతో సాగింది కాదని స్పష్టీకరించారు. మహదాయి నదీ జలాల పంపిణీ వివాద పరిష్కారానికి గోవా ముఖ్యమంత్రి మనోహర్ పరిక్కర్‌తో సంప్రదింపుల్ని జరపనున్నట్లు వెల్లడించారు. కర్ణాటక రైతు నాయకులు, శాసనసభ్యులతో కలసి త్వరలో గోవాకు వెళ్లనున్నట్లు వివరించారు.

12న అమిత్ షా రాక.

భాజపా అధ్యక్షుడు అమిత్ షా ఈ నెల 12,13,14 నగరంలో మకాం చేసి విధానసభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గదర్శనం చేస్తారని యడ్యూరప్ప తెలిపారు.ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఆయన సూచనల్ని పాటించినందుకు పార్టీ గెలిచిందని చెప్పారు.

# వ్యవస్థకే అవినీతి చీడ

బెంగళూరు : ప్రభుత్వ అధికారులు, నాయకులు, ఉద్యోగుల అవినీతితోనే దేశాభి వృద్ధి దెబ్బతింటున్నట్లు లోకాయుక్త విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సంతోష్‌హెగ్డే ఆవేదన వ్యక్తం చేశారు. లంచముక్త కర్ణాటక నిర్మాణ వేదికె ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మొక్కకు నీరు పోసి వేదికె మొదటి వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో అవినీతి, లంచగొండితనాన్ని అంతం చేసేందుకు పలు చట్టాలున్నప్పటికీ వాటిలోని లొసుగుల్ని ఎక్కువ మంది అడ్డుపెట్టుకుని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవకు ప్రాధాన్యమివ్వాల్సిన ఉద్యోగులు పక్కదారి పట్టడంతో సమస్య తీవ్రరూపం దాల్చిందన్నారు. పలు కుంభకోణాల కారణంగా లక్షల కోట్ల రూపాయలు అవినీతిపరుల ఖాతాల్లోకి వెళ్లిపోయాయని విమర్శించారు. అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరటం లేదన్నారు. ప్రతి రూపాయికి కేవలం 15 పైసలు మాత్రమే ప్రజలకు చేరుతున్నట్లు విశ్లేషించారు. సమావేశంలో వేదికె అధ్యక్షుడు రవి కృష్ణారెడ్డి, మాజీ స్పీకర్ కృష్ణ, సంస్థ పథాధికారులు మోహన్ రాజ్, శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల అధికారిపై విజిలెన్స్ దాడులు

బరగఢ్ : బలంగీర్ జిల్లా పౌరసరఫరాల అధికారి రంజన్ సేట్ ఇళ్లు, కార్యాలయాలపై విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు చేశారు. బలంగీర్ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం, బరగఢ్‌లోని ఇల్లు, భువనేశ్వర్‌లోని అపార్ట్‌మెంట్లలో ఏకకాలంలో దాడులు చేశారు. కెంధుజర్ జిల్లా విజిలెన్స్ డీఎస్పీ హరికృష్ణ మాఝి ఆధ్వర్యంలో దాడులు జరిగాయి.

అవినీతి ఆరోపణలు రావడంతో అయిదుచోట్ల దాడులు చేశామని పలు ఫైళ్లు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## బిజద, కాంగ్రెస్ మధ్య సంబంధాలున్నాయి

### భాజపా ఉపాధ్యక్షుడు సమీర్ మహంతి

భువనేశ్వర్ : గత 17 ఏళ్లుగా రాష్ట్రంలో పాలనలో ఉన్న బిజద సర్కార్ కాంగ్రెస్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు మోసగిస్తోందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమీర్ మహంతి ఆరోపించారు. భాజపా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్గతంగా స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ బయటకు శతృత్వం ప్రదర్శిస్తున్నాయన్నారు. శుక్రవారం కాంగ్రెస్ చీఫ్‌విప్ తారాప్రసాద్ వాహనిపతి ఈ విషయం మీడియా ముందు స్పష్టం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ పాలక పార్టీతో చేతులు కలపడం వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాలేదన్నారు.

# విద్యుత్తు రైలు వేళల మార్పు

చెన్నై : చెన్నైనుంచి అరక్కోణం మధ్య నడిచే విద్యుత్తు రైలు వేళలను తాత్కాలికంగా మార్పు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ మార్గంలోని పట్టాభిరాం స్టేషన్ వద్ద పనుల కారణంగా ఈ నెల 7 నుంచి 21వ తేదీ వరకు ఆదివారాలు మినహా మిగిలిన రోజుల్లో ఈ మార్పు అమలులో ఉంటుందన్నారు.

అందులో భాగంగా చెన్నై - తిరుపతి (66047) రైలు తిరువళ్ళూరు వరకు నిదానంగా నడపడం వల్ల రేణిగుంటకు 45 నిమిషాలు ఆలస్యంగా చేరుతుందన్నారు. తిరుపతి నుంచి సాయంత్రం 5.05 గంటలకు బయలుదేరు (66048) రైలు తిరువళ్ళూరు నుంచి చెన్నై వరకు ఆలస్యంగా నడవడం వల్ల 45 నిమిషాలు ఆలస్యంగా చెన్నై చేరుతుందని తెలిపారు.

# దాడుల నుంచి ఉపశమనం

### భవిత డోలాయమానం



బెంగళూరు : ఆదాయపు పన్ను శాఖ దాడుల నుంచి బయట పడిన ఇంధన మంత్రి శివకుమార్ భవిత ఏంటనే విషయం రాజకీయ వర్గాల్లో చర్చకు ఐతమిచ్చింది. ఆయన రాజధాని నగరంలోనే చురుగ్గా, క్రియాశీలంగా గడిపారు. దాడుల వల్ల కుంగినట్లు కనిపించలేదు. మాధ్యమ ప్రతినిధులతో గతంలో మాదిరి గడుసుగా, సూటిగా, నిర్మొహమాటంగా మాట్లాడారు. బెంగళూరు విజయనగరంలో వెలిసిన నొణవినకెరె అజ్జయ్య మందిరాన్ని దర్శించి పూజించారు. అక్కడి నుంచి నేరుగా ఈగల్టన్ రిసార్టుకు వెళ్లారు. అక్కడ బస చేసిన గుజరాత్ కాంగ్రెస్ సభ్యుల్ని కలుసుకున్నారు. కాసేపు పిచ్చాపాటీ సంభాషణ తర్వాత రెండు ప్రత్యేక బస్సుల్లో వారితో కలసి విధానసౌధ చేరుకున్నారు. అతిథుల్ని విధానసౌధ లోపలికి తీసుకెళ్లి దాని ప్రాభవం గురించి వివరించారు. విధానసౌధ-వికాససౌధ ఆవరణలోని గాంధీ ప్రతిమ వద్ద వారితో కలసి కాసేపు గడిపారు. ఛాయా చిత్రాలను తీసుకున్నారు. గాంధీకి ప్రియమైన భజన- రఘుపతి రాఘవ రాజారాం భజనను ఆలాపించారు. అందులోనూ శివకుమార్ గొంతు కలిపారు. అనంతరం రెండు బస్సులూ రాజభవన్ చేరుకున్నాయి. గవర్నర్ వాజుభాయి వాలా తమ రాష్ట్ర శాసనసభ్యులందరినీ పేరు పేరునా పలకరించి స్వాగతించారు.

ఆదాయపు పన్ను శాఖ దాడుల్ని సమర్థంగా ఎదుర్కొంటామని ప్రజాపనుల మంత్రి డాక్టర్ మహదేవప్ప అన్నారు. శనివారం ఉదయం ఇక్కడ మాధ్యమ ప్రతినిధులతో మాట్లాడారు. భాజపా నాయకత్వంలోని కేంద్రం ఆదాయపు పన్ను శాఖను విపక్షాల నేతల్ని నియంత్రించే సాధనంగా దిగజార్చిందని విమర్శించారు. నియమావళిని ఉల్లంఘించి అక్రమార్జనకు పాల్పడిన వారిపై ఆదాయపు పన్ను శాఖ దాడుల్ని జరపనివ్వండి. అక్షేపణ లేదు.

భాజపా ప్రభుత్వం దురుద్దేశ పూరితంగానే దాడుల్ని జరిపిస్తోందిఅని ఆరోపించారు. భాజపా పన్నాగాలు పారవు. సమర్థంగా ఎదుర్కొంటాం. భీతిల్లటం లేదు అన్నారు.

# గనుల యజమానులకు కాపాడేందుకు ప్రభుత్వ యత్నం

### భాజపా కార్యదర్శి బృగుబక్షి పాత్ర్



భువనేశ్వర్ : అవినీతిపరులైన గనుల యజమానులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని భాజపా రాష్ట్ర కార్యదర్శి బృగుబక్షి పాత్ర్ ఆరోపించారు. భాజపా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన రూ.59 వేల కోట్ల గనుల అవినీతిపై సుప్రీంకోర్టు విచారణ నిర్వహించి అవినీతికి పాల్పడిన గనుల యజమానులు నూటికి నూరుశాతం జరిమానాలు చెల్లించాలని ఆదేశించిందన్నారు. రాష్ట్రంలో రూ.59 వేల కోట్ల గనులస్కాం జరిగినట్లు దీనిపై దర్యాప్తు చేసిన కమిషన్ కూడా తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు. శుక్రవారం రాష్ట్ర గనులశాఖ మంత్రి ప్రఫుల్ల మల్లిక్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం రూ.17 వేల నుంచి రూ.18 వేల కోట్ల అవినీతి మాత్రమే జరిగినట్లు చెప్పారని, ప్రభుత్వం అవినీతికి పాల్పడిన గనుల యజమానులకు అండగా ఉండేందుకు ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇటీవల గనుల స్కాంపై వివరాలు తెలిపిందని, ఆ వివరాల ప్రకారం కోయిడ సర్కిల్లో రూ.13 వేల కోట్లు, కేంఝుర్ జొడ ప్రాంతంలో రూ.44 వేల కోట్లు, కేంఝుర్‌లో రూ.1065 కోట్లు, కొరాపుట్‌లో రూ.44 లక్షలు, బరిపదలో రూ.467 కోట్ల మేర అక్రమం జరిగినట్లు వెల్లడించిందని, ఆయా చోట్ల అక్రమాలకు పాల్పడిన గనుల యజమానులకు ప్రభుత్వం నోటీసులు కూడా జారీ చేసిందని తెలిపారు. ఈ అవినీతితో ముఖ్యమంత్రికి కూడా సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు.

# ట్రైబ్యునల్ ఏర్పాటుకు సిద్ధమే

### కేంద్రమంత్రి సంజీవ్ బలియా

గోపాలపూర్ : ఒడిశా-ఛత్తీస్‌గఢ్‌ల మధ్య నెలకొన్న మహానది జలవివాదం పరిష్కారానికి ట్రైబ్యునల్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమేనని జలవనరుల శాఖ సహాయమంత్రి సంజీవ్‌బలియా తెలిపారు. ఆయన ఢిల్లీలో విలేఖర్లతో మాట్లాడుతూ ఒడిశా ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, మరోవైపు ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని కోరినందున జలవనరుల శాఖ దీనికి సంబంధించి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.

ముందుగా ఉభయ రాష్ట్రాల ఉన్నతాధి కారులతో చర్చిస్తామని, సమస్య పరిష్కారం కాని పక్షంలో ట్రైబ్యునల్ ఏర్పాటవుతుందన్నారు. ఈ ప్రక్రియ కోసం ఏడాది వ్యవధి పడుతుందని, ట్రైబ్యునల్ అన్నది ఆషామాషీ కాదని తెలిపారు. మహానది అంశం ఉభయ రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకోవడమే ఉత్తమమన్న బలియా కేంద్రం దీనికి పూర్తిగా సహకరిస్తుందన్నారు.

# స్నేహబంధాలు

బెలగావి : స్నేహితుల దినోత్సవం, రాఖీ పండుగ కోసం కరకంకణాలు, సాన్నిహిత్య బంధాలు (ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్) సిద్ధమయ్యాయి. వాటి విక్రయాలు ఇటు బెంగళూరు నుంచి అటు గల్లీ వరకు జోరందుకున్నాయి. శనివారం బెళగావిలో దుకాణాలు రద్దీగా కనిపించాయి. మైసూరు, హుబ్బళ్లి, ధార్వాడ, మంగళూరులోనూ విక్రయాలు జోరుగా సాగాయి.

మొదటి పేజీ తరువాయి

## మర్యాద పాటించండి

వారికి తమ లక్ష్యంపై శ్రద్ధ ఉన్నట్లు వెల్లడవుతుందని పేర్కొంది. న్యాయ పరిపాలనకు మర్యాద భావన అత్యధికంగా దోహదపడుతుందని తెలిపింది. జస్టిస్ తర్లోక్ సింగ్ చౌహాన్, జస్టిస్ అజయ్ మోహన్ గోయెల్ డివిజన్ బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను ప్రభుత్వోద్యోగులందరికీ తెలియజేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కోర్టుకు హాజరయ్యే ప్రభుత్వోద్యోగులకు డ్రెస్ కోడ్‌ను విధిస్తూ జార్ఖండ్ హైకోర్టు ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## యోగి ఆదిత్యనాథ్ రాజీనామా

పగ్గాలు చేపట్టిన ఆరు నెలల్లోగా ఆయన యూపీ ఉభయ సభల్లో ఏదో ఒక చోటి నుంచి ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఇప్పటికే యూపీ సీఎంగా నాలుగు నెలలు పూర్తి చేసుకున్న యోగి ఆదిత్యనాథ్ 6 నెలల పదవీకాలం సెప్టెంబర్ 18తో పూర్తి కానుంది. కాగా, యోగి మంత్రివర్గంలోడిప్యూటీ సీఎంగా ఉన్న కేశవ్ మౌర్య కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉన్నప్పటికీ ఇంకా రాజీనామా సమర్పించలేదు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణను దృష్టిలో ఉంచుకుని పార్టీ నుంచి ఆయనకు ఆహ్వానం వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అలాకాని పక్షంలో ఆయన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.

## ఇంతటి దారుణానికి ఎవరూ సాహసించరు

ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీపీఎంకు చెందినవారే రాజేశ్‌ను హత్య చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. రాజేశ్ కుటుంబాన్ని ఓదార్చిన అనంతరం అరుణ్ జైట్లీ మాట్లాడుతూ రాజేశ్ చేసిన త్యాగం ప్రతీ కార్యకర్తను ప్రేరేపిస్తుందని చెప్పారు. ఈ కష్టకాలంలో రాజేశ్ కుటుంబానికి కార్యకర్తలంతా అండగా నిలవాలని కోరారు.

సీపీఎం కార్యకర్తల దాడిలో గాయపడిన ఆరెస్సెస్ నేత జయప్రకాశ్‌ను జైట్లీ పరామర్శించారు. జయప్రకాశ్‌పై ఎనిమిది నెలల క్రితం దాడి జరిగింది.

## పాదయాత్రకు బ్రేక్

యాత్రకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకుని ఆయన్ని వారం పాటు గృహ నిర్బంధం చేశారు. ఆ తర్వాత ఆయన పాదయాత్ర చేపట్టేందుకు ప్రయత్నిస్తుండగా రోజూ పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించేస్తున్నారు. ముద్రగడకు మద్దతుగా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి.

## కేంద్ర నిర్ణయం మార్చుకోవాలి

అరుణ్ జైట్లీకి విన్నవించారు. రాష్ట్రంపై భారం గురించి పార్లమెంటులో ఎంపీలు ప్రస్తావించారు. గత జీఎస్టీ కౌన్సిల్ భేటీల్లోనూ ఈ విషయాన్ని మంత్రులు లేవనెత్తారు. శనివారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ మరోసారి రాష్ట్రం తరఫున గట్టిగా వాదనలు వినిపించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, రహదారుల నిర్మాణంలాంటి కార్యక్రమాలపై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. అయినా ఆశించిన ఫలితం రాలేదు. ఏదో దయతలిచినట్టు.. 18% పన్ను రేటును 12శాతానికి తగ్గిస్తున్నట్టు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించడంపై సీఎం కేసీఆర్ తీవ్ర నిరసన వ్యక్తంచేశారు.

### అన్ని రాష్ట్రాలకూ అన్యాయం

జీఎస్టీ అమల్లోకి వచ్చిన ఈ ఏడాది జూలై 1వ తేదీకి ముందు ప్రారంభించిన ప్రాజెక్టులకూ జీఎస్టీ అమలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.19,200 కోట్ల మేరకు అదనపు భారం పడుతున్నదని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకూ అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిని జాతీయ సమస్యగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. జీఎస్టీ అమలు విషయంలో కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష విధానానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయాలని సీఎం నిర్ణయించారు.

### బడ్జెట్‌లో మార్పులు సాధ్యంకావు

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు అయ్యే వ్యయాన్ని బట్టి వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు చేసిందని, ఇప్పుడు జీఎస్టీ ద్వారా పడే అదనపు భారంతో వాటిని నిర్దిష్ట లక్ష్యం మేరకు అమలు చేయడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తీసుకున్న నిర్ణయం కావడం వల్ల అమలు కష్టమని అన్నారు. ప్రాజెక్టుల వ్యయాన్ని బడ్జెట్‌లో పొందుపర్చాల్సి ఉంటుందని, అది ఇప్పుడు సాధ్యం కాదని తెలిపారు. జీఎస్టీ వర్తింపు వల్ల ప్రాజెక్టుల అంచనా వ్యయాలు పెరుగుతాయని, ఈ అదనపు భారాన్ని ఇప్పుడు బడ్జెట్‌లో పొందుపర్చలేమని పేర్కొన్నారు. కాబట్టి కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయపోరాటం చేస్తామని స్పష్టంచేశారు.

### కంటితుడుపు చర్యగా

తెలంగాణ డిమాండ్‌ను లోతుల్లోకి వెళ్ళి అర్థం చేసుకుని జీఎస్టీ భారాన్ని తొలిగించడానికి బదులుగా ఏదో కనికరం చూపినట్లు ఆరు శాతం పన్నును తగ్గించడం కంటితుడుపు చర్యేనని రాష్ట్ర ప్రభుత్వవర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నది ఈ దయాదాక్షిణ్యాలను, పన్నురేటును తగ్గించడాన్ని కాదు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు కాబట్టి జీఎస్టీతో సంబంధం లేకుండా పాత పన్ను విధానాన్నే కొనసాగించాలన్నది తెలంగాణ డిమాండ్. జీఎస్టీ ఊసే లేనప్పుడు ఈ ప్రాజెక్టులను రాష్ట్రప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ పథకాలు దాదాపు ముగింపు దశకు వచ్చాయి. ఇప్పుడు జీఎస్టీ పేరుతో అదనపు భారాన్ని వేయడమంటే ఆ పనులకు బ్రేకులు వేయడమే. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను లబ్ధిదారులకు దక్కకుండా చేయడమేనని అధికారులు అంటున్నారు. వాస్తవానికి వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అనే విధానానికి కేంద్రం శ్రీకారం చుట్టి పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన వెంటనే అన్నింటికంటే ముందుగా అసెంబ్లీలో ఆమోదించింది తెలంగాణ ప్రభుత్వమే. కానీ ప్రజలకు ప్రయోజనం కలిగించే ప్రాజెక్టులను సైతం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చి అదనంగా భారం వేయడాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

### తెలంగాణ డిమాండ్‌కు అన్ని రాష్ట్రాల మద్దతు

కొనసాగుతున్న ప్రాజెక్టులపై ఐదు శాతం పన్నునే అమలుచేయాలని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి కే తారక రామారావు చేసిన డిమాండ్‌కు బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, గుజరాత్, రాజస్థాన్‌లతోపాటు పశ్చిమబెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాలు కూడా మద్దతు పలికాయి. బీజేపీ నేత, బీహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోదీ సైతం కేటీఆర్ వాదనకు మద్దతు తెలిపారు. కేటీఆర్ డిమాండ్‌పై ఆర్థికమంత్రి జైట్లీ మాట్లాడుతూ మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తదితర ప్రాజెక్టులపై జీఎస్టీ కౌన్సిల్ విధించిన 18% పన్నును 12శాతానికి తగ్గిస్తున్నట్టు చెప్పారు. పాత ప్రాజెక్టులతోపాటు కొత్త ప్రాజెక్టులన్నింటికీ ఈ పన్ను రేటు వర్తిస్తుందని తెలిపారు. అయితే ఈ నిర్ణయంతో తాము సంతృప్తి చెందడంలేదని, ప్రస్తుతం అమలవుతున్న 5% పన్నునే కొనసాగించాలని కేటీఆర్ స్పష్టంచేశారు. తమ డిమాండ్ మేరకు 18% పన్నును 12శాతానికి తగ్గించడంతో ఒక మేరకు మాత్రమే ఉపశమనం కలుగుతుందన్నారు. కనుక అదనంగా పడిన భారం మొత్తాన్ని తొలిగించాల్సిందేనని కేటీఆర్ కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.

దీంతో అన్ని రాష్ట్రాల నుంచి వివరాలను తెప్పించుకుని అధ్యయనం చేసిన తర్వాత హైదరాబాద్‌లో సెప్టెంబర్ 9న జరిగే జీఎస్టీ కౌన్సిల్ 21వ సమావేశంలో నిర్ణయం తీసుకుందామని జైట్లీ పేర్కొన్నారు. అయితే.. తాము కోరుతున్న విధంగా ఎట్టి పరిస్థితుల్లో 5% కొనసాగించాల్సిందేనని, ఈ దిశగా జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం రాకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించక తప్పదని కేటీఆర్ సమావేశంలోనే తేల్చిచెప్పారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు జీఎస్టీ ద్వారా 18% పన్నుతో పడే భారం ఏ స్థాయిలో ఉంది తదితరాలను పరిశీలించాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. దీనితోపాటు లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమపై 28% పన్ను విధించడం, బీడీ పరిశ్రమను కూడా సిగరెట్ పరిశ్రమతో సమానంగా చూస్తూ 28% పన్ను నిర్ణయించడం కూడా రాష్ట్రాలకు చాలా ఇబ్బంది కలిగిస్తుందని, వీటికి జీఎస్టీ వర్తింపజేయకుండా పాత విధానాన్నే కొనసాగించాలని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## వారం రోజుల్లో అందుబాటులోకి మదర్ మిల్క్ బ్యాంక్

మాట్లాడుతూ.. నిలోఫర్‌లో ఏర్పాటు చేయబోయే మదర్ మిల్క్ బ్యాంక్‌లో కనీసం 450 యూనిట్ల అమ్మపాలు నిల్వ చేసే సామర్థ్యం ఉందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన యంత్రాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. ముర్రిపాలు పచ్చగా ఉంటాయని నిర్దాక్షిణ్యంగా నేలపాలు చేస్తుంటారని, అది బిడ్డకు సర్వరోగ నివారిణిగానే కాదూ.. ఆరోగ్య సమస్యలను జయించే శక్తి కూడా ఉందని మరిచిపోతున్నారన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ప్రతినిధి శ్యామ్ పెనుమాక, యూత్ ఫర్ సేవ, డాక్టర్ ఫర్ సేవ సంస్థలు ప్రతినిధులతో పాటు కార్పొరేట్ సంస్థ ఉద్యోగులు హాజరయ్యారు.

# లోకమాన్య ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం

## పోలీసుల తనిఖీల్లో ఒకరి అరెస్టు.. తుపాకీ స్వాధీనం



మహబూబాబాద్: తన మిత్రుడు ఇచ్చిన దేశీయ తుపాకీని విక్రయించేందుకు యత్నించడమే కాకుండా వివిధ వర్గాల వారిని తుపాకీ చూపించి బెదిరించాలనే లక్ష్యంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న నెల్లికుదురు మండలం జామ్లా తండాకు చెందిన గుగులోతు వీరన్నను అరెస్టు చేసి అతడి వద్ద ఉన్న తుపాకీని కేసముద్రం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం సాయంత్రం మహబూబాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘటన వివరాలు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వివరించారు...

ఎస్పీ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నెల్లికుదురు మండలం రత్తిరాంతండా గ్రామ పంచాయితీ పరిధిలోని జామాతండాకు చెందిన గుగులోతు సుందర్‌సింగ్ హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. సుందర్‌సింగ్ నెల్లికుదురులో ఫొటో స్టూడియో నడుపుతున్న తన దూరపు బంధువె%న అదే తండాకు చెందిన గుగులోతు వీరన్న దగ్గరికి తరచూ వచ్చేవాడు. ఈ నేపథ్యంలో సుందర్‌సింగ్ తనవెంట తెచ్చిన దేశీయ(కంట్రీమేడ్) తుపాకీని 15 రోజుల క్రితం నెల్లికుదురు వీరన్నకు ఇచ్చాడు. తుపాకీని ఎవరికైనా విక్రయించి తనకు రూ.30 వేలు ఇవ్వాలని కోరారు. ఎక్కువ నగదు వస్తే నీవే తీసుకోవాలంటూ తుపాకీని వీరన్నకు ఇచ్చాడు. తుపాకి విక్రయిస్తే మరో నాలుగు తుపాకులు తెచ్చి ఇస్తానంటూ సుందర్‌సింగ్ వెళ్లిపోయాడు. ఐతే వీరన్న ఆ తుపాకీని విక్రయించే ప్రయత్నం చేశాడు. తుపాకీ విక్రయించడం అతనికి సాధ్యం కాకపోవడంతో వీరన్నకు దురాలోచన కలిగింది. వివిధ వర్గాల వారిని బెదిరించి నగదు వసూలు చేయాలని నిర్ణయించుకున్నాడు. తన ఆలోచనను అమలు చేసేందుకు శనివారం నెల్లికుదురు నుంచి కేసముద్రం వైపు శనివారం ఉదయం ద్విచక్రవాహనంపై వెళుతున్నాడు. కేసముద్రం ఎస్సై శ్రీనివాసరెడ్డి, సిబ్బంది గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న వీరన్నను వెంటాడి పట్టుకోగా అతని వద్ద దేశీయ తుపాకీ, రెండు బుల్లెట్లు లభించాయి. వీరన్నను అరెస్టు చేసి అతని వద్ద నుంచి ద్విచక్రవాహనం, తుపాకీ, రెండు బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు.

### అక్రమంగా ఆయుధాలు కలిగి ఉండడం నేరం

అక్రమంగా ఆయుధాలను కలిగి ఉండటం నేరమని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హెచ్చరించారు. జిల్లాలో తుపాకీ సంస్కృతిని ఉన్నట్లు తాజాగా జరిగిన కొన్ని సంఘటనలు మా దృష్టికి వచ్చాయన్నారు. జిల్లాలో ఇప్పటికే మూడు సంఘటనల్లో తుపాకులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. జిల్లాలో నక్సల్స్ లొంగిపోయినపుడు వారివద్ద ఉన్న తుపాకులను అప్పగించకపోవడంతో అక్కడక్కడ ఇలాంటివి బయటపడే ఆస్కారముందన్నారు. ఇప్పటికైనా అనుమతి లేకుండా తుపాకులు ఉంటే పోలీసులకు డిపాజిట్ చేయాలన్నారు. తమ తనిఖీల్లో దొరికితే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో డీఎస్పీ రాజమహేంద్రనాయక్, రూరల్ సీఐ ఎంఎన్ఎం లింగయ్య, కేసముద్రం ఎస్సై శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

# మిథనాల్ ఉత్పత్తిపై దృష్టి అవసరం

## సీఎస్ఐఆర్- ఐఐసీటీ వార్షికోత్సవంలో నీతిఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్

లాలాపేట: ప్రస్తుతం దేశంలో ముడిచమురు దిగుమతి పెరిగిందని, దీన్ని తగ్గించుకోవడానికి మిథనాల్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ సభ్యుడు డా.వీకే సారస్వత్ అన్నారు. సీఎస్ఐఆర్- ఐఐసీటీ వార్షికోత్సవం సందర్భంగా తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న బొగ్గు నిక్షేపాల ద్వారా 200 సంవత్సరాల వరకు సరిపడా మిథనాల్ ఉత్పత్తి చేయవచ్చునన్నారు. దీనిపై దృష్టి పెడితే ముడిచమురుపై ఖర్చు పెడుతున్న నిధుల్లో ఏటా 10,000 కోట్ల డాలర్లను ఆదా చేయడానికి వీలుందన్నారు. మిథనాల్ ఉత్పత్తిలో 4.7 కోట్ల టన్నుల ఉత్పత్తితో ప్రస్తుతం చె%నా ముందుందన్నారు. మనం ఆ స్థాయికి చేరడానికి బొగ్గు నిక్షేపాలు, బయోగ్యాస్ వంటి వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. మిథనాల్ వాడితే 35 శాతం పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని.. దీనిపై ప్రధానమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నేటి పరిస్థితుల్లో రోజు 100 టన్నుల మిథనాల్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే రూ.300 కోట్లు, 1,600 టన్నుల మిథనాల్ ఉత్పత్తి చేయడానికి రూ.1,200 కోట్లు అవసరం ఉందన్నారు. పరిశోధనల్లో ఐఐసీటీకి ఉన్న అనుభవం నేపథ్యంలో దీని సహకారం తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. ఐఐసీటీ సంచాలకుడు చంద్రశేఖర్, మాజీ డె%రెక్టర్ జేఎస్‌యాదవ్, సీసీఎంబీ డె%రెక్టర్ రాకేష్ మిశ్రా, సీనియర్ సైంటిస్టు శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్కడికక్కడ ఫిల్లింగ్ కేంద్రాల వద్ద ట్యాంకర్లను నిలిపివేశారు. ప్రస్తుతం నగరంలో 900 పైగా ట్యాంకర్లు తిరుగుతున్నాయి. ఇవన్నీ జలమండలి అద్దె తీసుకొని తిప్పుతోంది. ఇందులో 200 ట్యాంకర్లు ఉచితంగా...మిగతా వాటిని పెయిడ్ ట్యాంకర్లగా వినియోగిస్తున్నారు. గృహ అవసరాలకైతే 5 వేల లీటర్లు రూ.400, అదే వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు రూ.700 వరకు ప్రస్తుతం వసూలు చేస్తున్నారు. ఇందులో మూడొంతులు ట్యాంకర్ల యజమానులకు, ఒక వంతు బోర్డుకు వెళ్తొంది. కొన్నేళ్లుగా ట్యాంకర్ల అద్దెలు పెంచలేదని, గృహ, వాణిజ్య ట్యాంకర్లపై చెరో రూ.100 చొప్పున పెంచాలని కోరారు.

# ఎస్సీ రిజర్వేషన్లు దుర్వినియోగం కాకుండా చూడాలి

- నకిలీ పత్రాలు గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైంది
- జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కర్నె శ్రీశైలం
- నిజమైన ఎస్సీలకు అన్యాయం జరుగుతోంది

తెలంగాణచౌక్: ఎస్సీ రిజర్వేషన్లు కొందరు అనర్హులు పొందుతున్నారని, వాటిని దుర్వినియోగం కాకుండా చూడాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కర్నె శ్రీశైలం అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మతం మారిన కొందరు క్రైస్తవులు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలతో రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని ఆరోపించారు. నకిలీ పత్రాలు గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. బీసీ-ఏలో ఉన్న సంచార జాతులవారు కూడా బేడగ జంగాలని ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని పేర్కొన్నారు. దీంతో నిజమైన ఎస్సీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30న సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా నాయకులు బోంకూరి రాములు, కోండూరి పోచయ్య పాల్గొన్నారు.

# సెప్టెంబరు 11న జాతీయ సైన్స్ సెమినార్

## అర్బన్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసచారి

బాలసముద్రం: స్వచ్ఛ భారత్, సైన్స్ అండ్ టెక్నాలజీ అవకాశాలు సవాళ్లు అనే అంశాలపై సెప్టెంబరు 11వ తేదీన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించనున్నట్లు వరంగల్ అర్బన్ .జిల్లా విద్యాశాఖాధికారి సున్నం శ్రీనివాస చారి పేర్కొన్నారు. 8నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈపోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మండల స్థాయిలో ఆగస్టు 28వ తేదీ లోపు ఈపోటీలను నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారులకు సూచించారు. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారితో పాటు గైడ్ టీచర్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన వారిని సెప్టెంబర్ మూడో వారంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. తెలుగు, ఆంగ్లం బాషల్లో ఆరు నిమిషాల సమయంలో విద్యార్థులు అంశంపై వివరించాలన్నారు. పవర్‌పాయింట్, చార్టులు ఉపయోగించవచ్చని తెలిపారు. జాతీయ స్థాయి సెమినార్ నవంబర్ 9వ తేదీన కలకత్తాలోని బిర్లా ఇండస్ట్రియల్ మ్యూజియంలో జరుగుతాయన్నారు. జిల్లాలోని సమస్త పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు.

# పచ్చని తెలంగాణే లక్ష్యం

యూసుఫ్‌గూడ : పచ్చని తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు. మూడో విడత హరితహారంలో భాగంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వద్దగల పోలీస్ మైదానంలో శనివారం మెగా హరితహారం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహమూద్ అలీ మాట్లాడుతూ... బంగారు తెలంగాణాలో హరితహారం ఒక భాగమన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ..పచ్చని తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి హరితహారాన్ని ప్రవేశపెట్టారని, అందరూ భాగస్వాములు కావాన్నారు. నటుడు రానా మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం హరితహారం చేపట్టడం అభినందనీయమన్నారు. 60ఏళ్ల నాటి నగరాన్ని మళ్లీ చూడాలంటే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గోపీనాథ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడో విడత హరితహారంలో 2లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 2లక్షలు పంపిణీ చేశామన్నారు. ఉపమేయర్ బాబా ఫసీయుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చని, మొక్కల ఆవశ్యకత చాటాలన్నారు. జబర్దస్త్ ఫేం రచ్చ రవి మొక్కల రక్షణకు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ రఘుప్రసాద్, సర్కిల్ నం.10సీ ఉప కమిషనర్ రమేష్, బంజారాహిల్స్ డివిజన్ ఏసీపీ నోముల మురళీ, మొదటి పటాలం కమాండెంట్ వె%.శ్రీనివాస్‌రావు నటి క్యాథరిన్ పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్ : రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. నక్కలగుట్టలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన నర్సంపేట నియోజకవర్గ పరిధి ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి సమీక్షించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కేంద్రం నిధులతో అదనంగా 960ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆగస్టు 11వ తేదీ నాటికి డీపీఆర్ పూర్తి చేస్తామన్నారు. ఈమేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగినవారందరికీ ఇళ్లు మంజురు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల పంపిణీ పురోగతిని ఈనెల 8 న డివిజన్ స్థాయిలో సమీక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సంపేట ఆర్డీఓ రవి తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### ఆగస్టు 28నాటికి మొక్కల పంపిణీ పూర్తి

ఆగస్టు 28వ తేదీ నాటికల్లా జిల్లాలోని నర్సరీల్లో ఉన్న మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం పలు శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. హరితహారంలో భాగంగా మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఇళ్లకు సరఫరా చేసే టేకు, పండ్లు, పూల మొక్కలను 25 రోజుల్లో 25లక్షలు పంపిణీ చేయాలన్నారు. ఈజీఎస్ ద్వారా ప్రతీ మండలానికి 50వేల టేకు మొక్కలు రైతుల పొలం గట్ల వద్ద నాటేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డి కట్టించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో హరితసైన్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, గోపాలమిత్ర, యువజన సంఘాలు, తదితర వాటిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఆగస్టు 15న జెండా ఆవిష్కరణకు ముందు గ్రామాల్లో విద్యార్థులతో స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు.

# నాణ్యమైన విద్య అందించేందుకు కృషి

## సైకిళ్లు, బ్యాగులు అందజేసిన ఎమ్మెల్యే చింతల

ఖైరతాబాద్ : ప్రతి విద్యార్థి ముఖంలో ఆనందం చూడాలని, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్య పొందాలనే పాఠశాలలో సౌకర్యాలు, విద్యార్థులకు చేయూత ఇస్తున్నట్లు ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. రాజ్‌భవన్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పెద్ద ఎత్తున సైకిళ్లు, బ్యాగులు, బూట్లు, నోటు పుస్తకాలు అందజేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొనసాగుతున్న నేమీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 9, 10 తరగతుల విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. మొత్తం 1180 మంది విద్యార్థులకు విద్యా ఉపకరణాలు ఇచ్చారు. భావితరానికి బడి.. నవ సమాజానికి గుడి అనే పేరుతో నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి సామ్యూల్‌రాజ్, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, మంజులత, భాజపా నగర ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎన్డీ నగేష్, రాష్ట్ర నాయకులు రామ్మోహన్, వైద్యనాథ్, మారుతి, లోకేష్, ఆదర్శ్, పరమేష్ పాల్గొన్నారు.

# జైల్లో మృతిపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

## పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్

వేములవాడ : కరీంనగర్ జైల్లో మృతి చెందిన కడమంచి వెంకటేష్ మృతిపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో రాష్ట్ర పౌరహక్కుల సంఘం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ వేములవాడకు చెందిన కడమంచి వెంకటేష్‌ను దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్ట్ చేసి గంభీరావుపేట, వేములవాడ పోలీస్‌ఠాణా, సీసీఎస్ పోలీసులు విచారణ పేరుతో విచక్షణ రహితంగా కొట్టారన్నారు. మర్మాంగాలకు కరెంట్ షాకులు ఇచ్చారని, రోకలి బండలితో కొట్టడం వల్ల కిడ్నీలు దెబ్బతిని మృతి చెందాడన్నారు. తెరాస ప్రభుత్వంలో లాకప్‌డెత్‌లు ఎక్కువయ్యాయని, వెంకటేష్ మృతికి కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో నక్సలైట్లను చిత్రహింసలకు గురిచేసి చంపిన పోలీసులు అదే సంస్కృతిని దళితులు, నిరుపేదలపై ప్రతాపం చూపుతున్నారని విమర్శించారు. ముద్దాయిలను చట్టపరంగా విచారించాలి గానీ పోలీసులు కొట్టడమేమిటని ప్రశ్నించారు. వెంకటేష్ మృతి పోలీసుల హత్యగా కనిపిస్తుందన్నారు.

# రాఖీ కట్టి.. శిరస్త్రాణం అందించాలి

## మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్ : రాఖీ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరు సోదరులకు రాఖీ కట్టి శిరస్త్రాణం బహుమతిగా అందజేయాలని మంత్రి జోగు రామన్న అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సిస్టర్‌ఫర్‌ఛేంజ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు లభిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిరస్త్రాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపారు. అంతకుముందు జాగృతి జిల్లా మహిళ కన్వీనర్ బద్ధం కల్పన మంత్రికి రాఖీ కట్టి శిరస్త్రాణం అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజన్న, జడ్పీటీసీ సభ్యుడు అశోక్, జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్, టీజేఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గంట ప్రమోద్‌కుమార్, టీజేవైఎఫ్ జిల్లా కన్వీనర్ కళ్లెం ప్రవీణ్‌రెడ్డి, సభ్యులు గోలి శంకర్, చెన్న సాయిక్రిష్ణ, జ్ఞానేశ్వర్, కార్తిక్, సాయిక్రిష్ణ, శ్రీకాంత్‌తో పాటు తెరాస సాజిదొద్దిన్, యూనిస్‌అక్బానీ తదితరులున్నారు.

# రెండు ఎంఎంటీఎస్ సర్వీసులు రద్దు

హైదరాబాద్: ఎంఎంటీఎస్ రైళ్లు నడిచే మార్గంలో ఎక్కువ మొతాదులో వచ్చే విద్యుత్తును తట్టుకునే విధంగా కేబుల్‌లో మార్పులు చేస్తుండటంతో రెండు ఎంఎంటీఎస్ సర్వీసులను రద్దు చేసినట్లు ద.మ.రైల్వే ప్రకటించింది.

ఎంఎంటీఎస్ రైలు నంబరు 47184 (లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా)ను సికింద్రాబాద్ వరకు, అలాగే రైలు నంబరు 47162 (ఫలక్‌నుమా నుంచి లింగంపల్లి)ను సికింద్రాబాద్ నుంచి లింగంపల్లి వరకూ నడుపుతారు.

# వినాయక నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు



కరీంనగర్ : వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంయుక్త పాలనాధికారి బద్రి శ్రీనివాస్ అన్నారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు మానకొండురు చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్‌ను ఎంచుకున్నామని తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించుటకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేస్తామన్నారు. డీఆర్వో ఆయేషామస్రత్ ఖానం, ఆర్డీవోలు రాజాగౌడ్, చెన్నయ్య, ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజేశం, అదనపు మున్సిపల్ కమిషనర్ గౌతంరెడ్డి పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు అవగాహన కేంద్రం

హైదరాబాద్ : హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని, ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైన హజ్ యాత్రకు వెళ్లి రావాలని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌కు చెందిన ఆల్-మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ ఓ ఉమ్రా గ్రూప్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని బంజారా ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికులకు ఏర్పాటు చేసిన అవగాహన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక అవకాశాలు, రాయితీలూ కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం తరఫు నుంచి ఇక్కడ ఏటా ప్రత్యేక ఏర్పాట్లు చేసి పంపుతున్నట్లు వివరించారు.

# విజయభాను

## సంపాదకీయం

### బలపడుతున్న రియల్‌ఎస్టేట్

ఇంతకాలం స్థిరాస్తి రంగంలో మోసాలు ఉంటాయని జడుసుకొని దూరం ఉన్న మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కొనుగోలుదార్లు ఇప్పు డు ధైర్యంగా ముందుకు వస్తారు. పట్టణ ప్రాంతంలో ఉండే నిర్మాణ ప్రాజెక్టులను తనిఖీ చేసుకొని ధైర్యంగా కొనుక్కోవచ్చు. స్థిరాస్తి రంగంలో ఉండే మోసాల వల్ల ఇతర రంగాలలో మదుపు చేసిన వారు, ఇప్పుడు ఈ వైపు దృష్టి సారిస్తారు. దీనివల్ల క్రమంగా రియల్ ఎస్టేట్ రంగం మరింత బలపడుతుంది. స్థిరాస్తి వ్యాపార రంగం పద్ధతి ప్రకారం జరుగడం అన్ని పక్షాలకూ శ్రేయోదాయకం. స్థిరాస్తి రంగ నియంత్రణకు, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కొత్త నిబంధనలు స్థిరాస్తి కొనుగోలుదారులకు మోసాలు జరుగకుండా భరోసా కల్పిస్తున్నయి. ఈ రంగంలో మోసాలను అరికట్టడానికి నిబంధనలను కట్టుది ట్టం చేస్తూనే, వ్యాపారాభివృద్ధికి దోహదపడటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే స్థిరాస్తి నియంత్రణ చట్టాన్ని (రెరా) తెచ్చిన కేంద్రం వీటిని రాష్ట్రాలు అమలు చేయడానికి మూడు నెలల వ్యవ ధి ఇచ్చింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం స్పష్టంగా లేకపోవడంతోపాటు ఇతర్రతా విమర్శలు ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రం అమలులోకి తెచ్చిన కొత్త నిబంధనలు మాత్రం స్పష్టం గా మోసాలకు తావివ్వకుండా ఉన్నాయి. కేంద్ర చట్టంలో కనీస మార్పులు మాత్రమే చేసి వీలైనంత వరకు యథాతథంగా అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం సఫలమైంది. కొత్త నిబంధనల వల్ల స్థిరాస్తి వ్యాపారంలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొంటుంది. స్థిరాస్తి రంగమంటేనే అనేక చిక్కులతో కూడుకున్నదనీ, మోసాలు ఉంటాయని కొనుగోలు దారులు భయపడుతూ ఉంటారు. ఇంతకాలం ఇంటి స్థలం లేదా ఇల్లు కొనుగోలుదారులు మోసపోతే వెంటనే వారిని ఆదుకునే దిక్కులేదు. జీవితకాలమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతో ఎక్కడైనా ఇంటి స్థలం కొని, ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా గడుపాలని వృద్ధులు కోరుకుంటారు. తీరా స్థలం కొన్న తరువాత మరొకరు వచ్చి తమదని అనవచ్చు. లేదా అధికారులు వచ్చి అది పార్క్ స్థలమని లేదా మరొకటని అభ్యంతరం చెప్పవచ్చు. ఇట్లా వ్యాపారుల చేతిలో మోసపోయిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. కష్టార్జితం కోల్పోయిన బాధ జీవితాంతం మనసును తొలుస్తూ ఉంటే, వృద్ధాప్యంలో నీడలేని బతుకవుతుంది. ఇటువంటి మోసాలు జరుగకుండా తాజా నిబంధనలను రూపొందించారు. ఇంతకాలం స్థిరాస్తి వ్యాపారులు మోసం చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. అయితే కొనుగోలుదారులు న్యాయం పొందడం దీర్ఘకాల ప్రయాస. ఇప్పుడు మోసాలను ముందుగానే అరికట్టే విధంగా కొత్త నిబంధనలున్నాయి. ఇప్పుడు స్థిరాస్తి వ్యాపారి ముందుగా తమ ప్రాజెక్టును నమోదు చేయించుకొని అన్ని అనుమతులు పొందేవరకు ఒక్క అమ్మకం కూడా జరుపడానికి వీలులేదు. కనీ సం ప్రకటనలు చేయడానికి కూడా వీలులేదు. స్థిరాస్తి వ్యాపార సంస్థ తమ వివరాలన్నిటినీ రెరా వెబ్‌సైట్‌లో పొందుపరుచవలసి ఉంటుంది. ప్లాటు, ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుక్కోవాలనుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ చూసి వివరాలన్నీ తెలుసుకోవచ్చు. నిర్మాణ ప్రాజెక్టు చేపడుతున్న స్థిరాస్తి సంస్థ జాతకం అంతా వెబ్‌సైట్‌లో ఉంటుంది. నిర్మాణ ప్రాజెక్టు ప్రణాళిక, అనుమతులు, భూమి రికార్డు లు, ప్రాజెక్టు ప్రమోటరు ఫోటోలతో సహా వివరాలన్నీ అందులో ఉంటాయి. నిర్మాణ సంస్థ మూడేం డ్ల బ్యాలెన్స్‌షీట్లు, వార్షిక నివేదికలు కూడా ఉంటా యి. దీనివల్ల ఆయా సంస్థలను నమ్మవచ్చా లేదా అనేది కొనుక్కునేవ్యక్తి నిర్ధారించుకుంటా డు. అనుమతి లేకుండా ప్రకటనలు ఇచ్చినా, అమ్మినా నిర్మాణ ప్రాజెక్టులో పది శాతం అపరా ధ రుసుము చెల్లించవలసి ఉంటుంది. అదే నేరం మళ్ళా చేస్తే మూడేండ్లు ఖైదు అనుభవించవలసి వస్తుంది. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు (లేదా కన్సల్టెన్సీ సంస్థలు) కూడా రిజిస్టరు చేయించుకోవలసి ఉంటుంది. మోసాలకు పాల్పడితే రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. దీనివల్ల దళారులు తాము అమ్ముతున్న ప్లాట్లు, ఇండ్లు అనుమతులు గలవేనా అనేది నిర్ధారించుకుంటారు. దళారుల మాటలు నమ్మి కొనుక్కునే వారు మోసపోవడం ఉండదు. కొత్త నిబంధనలు అమలులోకి రావడం వల్ల స్థిరాస్తి వ్యాపార రంగం మార్పులకు లోనవుతుంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. అంతే తప్ప దీనివల్ల వ్యాపారం దెబ్బతినడమంటూ ఉండదు. రాతోరాత్ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా అవతారం ఎత్తెంది.

## టార్గెట్ ఇండియా.. చైనా మిలిటరీ ఆపరేషన్!




యుద్ధోన్మాద చైనా అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' మరోసారి డోక్లామ్ వివాదంపై చెలరేగిపోయింది. డోక్లామ్‌లో మోహరించిన భారతీయ సైన్యాన్ని తరిమికొట్టేందుకు చిన్నస్థాయి మిలటరీ ఆపరేషన్‌ను పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) ఈ వారాంతంలో చేపట్టనుందని 'నిపుణుల'ను ఉటంకిస్తూ ఆ పత్రిక చెప్పుకొచ్చింది.

'చైనా భూభాగంలోకి భారత సైనికుల చొరబాటును ఎక్కువకాలం చైనా సహించలేదనే విషయాన్ని గడిచిన 24 గంటల్లో చైనా వైపు నుంచి వెలువడిన వ్యాఖ్యలు.. భారత్‌కు తెలిపాయి. అయినా, భారత్ వెనుకకు తగ్గడానికి నిరాకరిస్తే.. రెండువారాల్లోపు చైనా చిన్నస్థాయి మిలిటరీ ఆపరేషన్‌ను చేపట్టవచ్చు' అని 'గ్లోబల్ టైమ్స్' పత్రిక హు ఝియాంగ్‌ను ఉటంకిస్తూ పేర్కొంది. దాదాపు రెండునెలలుగా వివాదాస్పద డోక్లామ్ ప్రాంతంలో భారత్-చైనా సైన్యాల మధ్య ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌ను చొరబాటుదారుగా అభివర్ణిస్తూ చైనా 15 పేజీల వివరణాత్మక పత్రాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. డోక్లామ్ నుంచి భారత సైనికులు స్వచ్ఛందంగా, బేషరతుగా వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేసింది.

డోక్లామ్ ప్రతిష్టంభన నెలకొని 50 రోజులైంది. నిజానికది భూటాన్ భూభాగం. అక్కడ చైనా రోడ్డు నిర్మించే ప్రయత్నం చేయగా... అది తమ ప్రయోజనాలకు భంగకరమని భారత్ అడ్డుపడింది. కానీ చైనా మాత్రం వివాదాన్ని పెద్దది చేయడం ద్వారా తాము అనుకున్నది సాధించింది. అక్కడేదో వివాదాస్పద అంశం ఉందనే అభిప్రాయాన్ని అంతర్జాతీయంగా కలిగించడంలో విజయవంతమైంది. చైనా తమ భూభాగాన్ని విస్తరించే క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. తొలుత సైనిక బలంతో ఇతర దేశాల భూభాగాన్ని దురాక్రమణ చేయడం, తర్వాత అది తమ అంతర్భాగమని అన్ని అంతర్జాతీయ వేదికలపై నొక్కి చెప్పడం. సాధ్యమైనంత ఎక్కువగా అంతర్జాతీయ వేదికలపై దీని ప్రస్తావన తెస్తుంది. ఫలితంగా సదరు చైనా ఆక్రమిత భూభాగం కాస్తా... వివాదాస్పద భూభాగంగా మారిపోతుంది. మరో విధానాన్ని కూడా డ్రాగన్ అనుసరిస్తోంది. చిలకొట్టుడుతో ప్రారంభించి మెల్లిగా దురాక్రమణను విస్తరిస్తుంది. దక్షిణ చైనా సముద్రంలో పారాసెల్స్, స్ప్రాట్లీ దీవుల సముదాయాలు పూర్తిగా తమవేనని చెప్పడం, కృతిమ దీవులను నిర్మించి ఆర్మీబేస్ కింద మార్చేందుకు మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయడం... ఇలాంటిదే. డోక్లామ్ కవ్వింపును కూడా చైనా విస్తరణ కాంక్షలో భాగంగానే ప్రపంచ దేశాలు చూడాల్సిన అవసరం ఉంది. 1949లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) అధికారాన్ని హస్తగతం చేసుకున్నపటి నుంచీ చైనా దురాక్రమణల ద్వారా తమ భూభాగాన్ని విస్తరిస్తూనే ఉంది.

## సూపర్ స్టార్ రజనీకి సీఎం షాక్!



చెన్నై: రాజకీయ అరంగేట్రంపై సంకేతాలు పంపుతున్న సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై తమిళనాడు సీఎం పళనిస్వామి సెటైర్లు విసిరారు. రాజకీయాల్లోకి రావాలనుకునే వారు ముందుగా ప్రజలకు సేవ చేయాలన్నారు. సినీ నటులు రాజకీయ ప్రకటనలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల మనసులు గెలుచుకోకుండా ఎవరూ అందలం ఎక్కలేరని వ్యాఖ్యానించారు. ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని కూలదోయాలని జరుగుతున్న ప్రయత్నాలు ఫలించబోవన్నారు. అమ్మ ఆశీస్సులు ఉన్నంతకాలం తమ ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. దివంగత సీఎం ఎంజీ రామచంద్రన్ జయంతోత్సవాల సందర్భంగా పెరంబలూర్‌లో జరిగిన బహిరంగ సభలో పళనిస్వామి ప్రసంగించారు.

## అమెరికాలో ఎయిరిండియా విమానానికి షాక్!



న్యూఢిల్లీ: ఎయిరిండియా విమాన ప్రయాణికులకు అమెరికాలో చేదు అనుభవం ఎదురైంది. షికాగో నుంచి న్యూఢిల్లీకి బయలుదేరాల్సిన ఎయిరిండియా విమానాన్ని అమెరికా వైమానిక భద్రతా సంస్థ (ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్-ఎఫ్ఏఏ) అర్ధంతరంగా అడ్డుకుంది. ఎయిరిండియా విమానంలోని పలు సీట్లకు ట్యాగ్ నంబర్లు లేకపోవడంతో ఈ మేరకు షాక్ ఇచ్చింది. ఎయిరిండియా విమానం బోయింగ్-777 (వీటీ ఏఎల్‌కే)లో అనూహ్యంగా తనిఖీలు నిర్వహించిన ఎఫ్ఏఏ.. విమానంలోని పెద్దసంఖ్యలో సీటు బెల్టులకు టెక్నికల్ స్టాండర్డ్ ఆర్డర్ (టీఎస్‌వో) ట్యాగ్ లేనట్టు గుర్తించింది. ఇది భద్రతాపరమైన అంశం కాకపోయినప్పటికీ.. తప్పనిసరిగా టీఎస్‌వో ట్యాగ్ ఉండాల్సిందేనంటూ విమానాన్ని నిలిపేసింది. 342 సీట్లు కలిగిన ఈ విమానం ఫుల్‌గా బుక్ అయి.. ప్రయాణికులతో బయలుదేరడానికి సిద్ధమైన సమయంలో ఈ ఘటన జరిగింది. దీంతో న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెన్నడీ విమానాశ్రయంలో పార్క్ చేసి ఉన్న ఎయిరిండియా విమానం బీ-777 నుంచి కొన్ని సీటుబెల్టులను డెల్టా విమానంలో షికాగోకు తెప్పించుకుంది. వీటిని ఇన్‌స్టాల్ చేసిన అనంతరం విమానం ఢిల్లీకి బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు విమానం బయలుదేరాల్సి ఉండగా.. ఎఫ్ఏఏ తనిఖీల కారణంగా ఎనిమిది గంటలు ఆలస్యంగా బయలుదేరింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక అమెరికా అధికారుల తీరుపై ఎయిరిండియా సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

## దీదీ ఫోన్ కోసం ఎదురుచూస్తున్నా : షారుక్‌ఖాన్

ముంబయి: షారుక్ ఖాన్ తాజాగా విడుదలైన తన చిత్రం జబ్ హ్యారీ మెట్ సెజల్ ప్రమోషన్స్ కోసం కోల్‌కతా వెళ్లారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన ఏటా రక్షా బంధన్ రోజు పశ్చిమ్‌బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుభాకాంక్షల కోసం ఎదురు చూస్తానని తెలిపారు.

నేను ప్రతి సంవత్సరం రక్షా బంధన్ రోజు దీదీ (మమతా బెనర్జీ) శుభాకాంక్షల కోసం ఎదురు చూస్తుంటాను. ఈ సంవత్సరం కూడా దీదీ ఫోన్ కోసం ఎదురు చూస్తున్నాను. ఇప్పటివరకు దీదీతో మాట్లాడే వీలు కుదరలేదు. రేపు ఉదయం నేను ఫోన్ చేస్తాను. అని షారుక్ వెల్లడించారు. కోల్‌కతాకి వెళుతున్న సమయంలో ఆయన స్వల్పంగా గాయపడ్డారు. దాంతో కాస్త ఆలస్యంగా అక్కడికి చేరుకుని మీడియాతో కాసేపు ముచ్చటించారు.

## కవి సమయం

### శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంఢ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : పూర్ణిమ రా. 10.57
శ్రవణం రా. 3.59 వ.ఉ. 6.37ల 8.19

సోమవారం
07-08-2017

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.

## శ్రీరామదూత శిరసా: నమామి:



### సంకీర్తన

అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్దుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్బగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్దులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది.జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు,నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉపదేశిస్తూ "త్రాసులోని ఒక పళ్లెంలో సమస్త మహామంత్రాలను అనంత కోటి జ్ఞాన ధ్యానాది సాధనాఫలాలను ఉంచి, రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు"అంటాడు.

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

"సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషధం కలదు. ఆదియే భగవన్నామం"

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును, మనసును దూరం చేసినప్పుడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి. అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.



# ప్రేమానుబంధాల రాఖీ పౌర్ణమి



అన్నా చెల్లెళ్ళ - అక్క తమ్ముళ్ళ అనుబంధానికి రాఖీ పండుగ ఒక ప్రతీక అమ్మానాన్నలతో సమానంగా ప్రేమను పంచిన సోదరులకు అన్నింటా విజయం కలగాలని ఆకాంక్షిస్తూ కట్టే రాఖీలో ప్రేమానుబంధాల ముడి ఉంది. కులం, మతం అనే భేదాలు లేకుండా భారతదేశమంతా ఒక వసుదైక కుటుంబం అని చాటే ఒక అర్థం ఈ రాఖీ పండుగలో ఇమిడి ఉంది.

అన్నదమ్ములు లేని వారు కూడ తాము సోదరులుగా భావించుకునే వ్యక్తులకు రాఖీని కట్టి ఈ పండుగను చేసుకుంటారు. ఆ క్షణంలో చెల్లిపోయేది కాదు. జీవితాంతం నిలిచిపోయేది. అన్నయ్య కలలు పండాలన్నా చెల్లాయి మనస్సు నిండాలన్నా అది స్వఛ్ఛమైన రక్షాబంధన్‌కే సాధ్యం. శ్రావణమాసం శుక్లపక్ష పౌర్ణమి రోజున వచ్చే పవిత్ర పర్వదినాన్ని శ్రావణ పౌర్ణమి అంటారు. ఆ రోజు రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, రక్షికా పూర్ణిమ, రఖీ సాలునో, సారవీ పూర్ణిమ,, నారికేళ పూర్ణిమ,, నార్లీ పున్నమి ఇలా వివిధ పేర్లతో ఈ పండుగను భారతదేశమంతా జరుపుకుంటారు. పూర్ణిమనాడు సంపూర్ణ చంద్ర దర్శనం లభిస్తుంది. మనస్సుకు చంద్రుడు అధిపతి కావడంతో సంపూర్ణ చంద్ర దర్శనం వల్ల మనస్సు ఉప్పొంగి ఆనంద సంద్రమవుతుంది. సముద్రుడు ఉవ్వెత్తున లేచే కెరటాలతో ఎగిసెగిసి పడతాడు. ఉత్తుంగ తరంగాలతో మానవాళికి ఆనందం కలిగిస్తాడు.

భారతీయ సంప్రదాయములో రాఖీ పౌర్ణమి విశిష్టమైన స్థానం కలిగివుంది. మహాభారత కథలోనూ రక్షాబంధన ప్రసక్తి మనకు కనిపిస్తుంది. ధర్మరాజు క ృష్ణుడిని రక్షాబంధన విశేషాలను గురించి అడిగినప్పుడు కృష్ణుడు దీనివల్ల కలిగే మేలును ఆయనకు వివరించాడు. రక్షాబంధనాన్ని ఒకసారి కట్టించుకుంటే ఇక ఆ సంవత్సరమంతా దుష్ట, ప్రేత, పిశాచ బాధ ఉండదని, అనారోగ్యాన్ని, అశుభాన్ని పోగొడుతుందని కృష్ణుడు చెప్పాడు. ఈ సందర్భంగా పూర్వం జరిగిన ఓ సంఘటనను కూడా ఆయన వివరించాడు.

పూర్వకాలంలో దేవతలకు, రాక్షసులకు విపరీతంగా యుద్ధం జరుగుతుండేది. ఆ యుద్ధంలో రాక్షసుల ధాటికి దేవతలు తట్టుకోలేక బాధపడుతుండేవారు. ఆ పరిస్థితి చూసి ఎలాగైనా దేవేంద్రుడికి విజయం కలగాలని ఇంద్రుడి భార్య శచీదేవి అతడికి రక్ష కట్టింది. ఆ తర్వాత యుద్ధానికి వెళ్ళిన ఇంద్రుడు రాక్షసులను చీల్చి చెండాడాడు. రక్షాబంధనానికి అంత గొప్ప శక్తి ఉంది.

ఒకరి సుఖాన్ని, ఉజ్వల భవితవ్యాన్ని మరొకరు కాంక్షించి ఆనందాన్ని పంచుకుంటారు. సోదరీలు తమ తోబుట్టువులైన అన్నదమ్ములకు రాఖీలు కట్టి వారి క్షేమం కోసం భగవంతుని ప్రార్థిస్తారు. భారతదేశంలో రాఖీ పండుగ (రక్షాబంధనం) ముఖ్యంగా ఉత్తరాది వారి సాంప్రదాయమైనప్పటికీ దక్షిణాదికి కూడా సంక్రమించడం వల్ల యావత్ భారతదేశంలో జరుపుకొంటారు.

అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టిన సందర్భంగా సోదరులు వారికి బహుమతులు ఇవ్వడంతో పాటు, తమ సోదరీల రక్షణ బాధ్యతను తమ విధిగా భావించడం ఈ పండుగలోని ఆంతర్యం.

భిన్నత్వంలో ఏకవత్వం సాధించబడాలంటే రాఖీ



పండుగ ఆవశ్యకత ఎంతయినా ఉంది. మనుషులు మారినా, ఆత్మీయతలు, అనుబంధాలు విలువలకు తిలోదకాలు ఇవ్వకుండా అనురాగాల పండుగగా ఇది పది కాలాల పాటు నిలుస్తోంది. నా అన్నవారు లేకపోయినా అమితంగా ఆత్మీయ అనురాగాలను పంచుకునే స్త్రీ పురుషుల మధ్య కూడా రక్షాబంధన్ పవిత్రతను ఆపాదిస్తోంది.

మహాబలవంతుడు, దానశీలుడు, రాక్షస రాజైన బలిచక్రవర్తిని దేవతల కోరికపై విష్ణువు తన శక్తిలో బంధించాడు. అంతటి విష్ణు శక్తి కలిగిన రక్షాబంధన్‌ను నీకు కడుతూ నిన్ను బంధిస్తున్నాను.

ఆ శక్తి నిన్ను ఎల్లవేళలా కాపాడుతుంది. ఓ రక్షాబంధనమా! నువు స్థిరత్వంతో వుందువుగాక అంటూ నోటికి తీపిని అందిస్తారు.

సోదరుని జీవితం ఎల్లప్పుడూ సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మనస్ఫూర్తిగా ప్రతి సోదరి దైవాన్ని స్మరిస్తుంది. ఈ విధంగా రక్షాబంధన్‌కు చారిత్రక విశిష్టత కూడా లభించింది.

## ఆరోగ్య భారత్ నిర్మాణమే లక్ష్యం

### డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ శశిబాల సింగ్



తిరుపతి : ఆరోగ్య భారత్ నిర్మాణమే పౌరుల లక్ష్యం కావాలని, చైతన్యంతో ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్(లైఫ్ సైన్సెస్) డాక్టర్ శశిబాల సింగ్ పిలుపునిచ్చారు. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో న్యూ హారిజాన్స్ ఇన్ ఎక్సర్‌సైజ్ అండ్ హెల్త్ అనే అంశంపై రెండురోజుల జాతీయ కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ఎస్వీయూ జంతుశాస్త్ర విభాగం, స్విమ్స్ ఫిజియోథెరపీ విభాగం, భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ(డీఆర్‌డీఓ)లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శశిబాల సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో అధిక జనాభాతో పాటు మానవ ఆరోగ్య సమస్యలు అధికమేనని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పనిభారం, ఒత్తిడి కారణంగా ఆరోగ్య సమస్యలు అధికమౌతున్నాయన్నారు. భారతీయులు కోట్లాది రూపాయలను వివిధ వ్యాధుల చికిత్సలకు వినియోగిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరి ఆరోగ్య పరిరక్షణ వారి చేతుల్లోనే ఉందని, చికిత్స కంటే నివారణ ఎంతో ప్రధానమన్నారు. ఆర్యోగ సంరక్షణలో వ్యాయామం, పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు. క్రమం తప్పక వ్యాయామం చేయడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. సరళమైన నడక, సైక్లింగ్ వంటి వ్యాయామ పద్ధతులు క్రమం తప్పకుండా అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్వీయూ రెక్టార్ ఆచార్య భాస్కర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వ్యాయామంపై ప్రజలకు ఎంతో అవగాహన, ప్రాధాన్యత ఉందన్నారు. కార్యశాల కన్వీనర్ ఆచార్య సత్యవేలు రెడ్డి మాట్లాడుతూ ఎస్వీయూలో విశిష్ట ప్రాధాన్యత కలిగిన వర్క్‌షాపుల్లో ప్రస్తుత వర్క్‌షాప్ నిలుస్తుందన్నారు. మానవ జీవితంలో వ్యాయామ ప్రాధాన్యతను ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ వీసీ ఆచార్య ఉదయగిరి రాజేంద్ర, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్బయ్య, డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు మధుసూధన్ పాలు, ఏక్తా ఖాన్డేల్‌వాల్, విశాల్ బన్సాల్, ఆచార్య ఉషారాణి, డాక్టర్ కిషోర్, డాక్టర్ చెన్నయ్య, అధ్యాపకులు నీరజ, జాకోబ్‌దాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



విజయవాడ : మధురానగర్ రత్నాగార్డెన్స్‌లో ఈ నెల 15న ఎస్పీ శ్రీనివాస్ యాదవ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 10వ వార్షిక శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని 45వ డివిజన్ కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. శుక్రవారం మధురానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. ముందుగా కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ మాట్లాడుతూ పదేళ్ళగా కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా మధురానగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కృష్ణస్వామి అమ్మవారు విచ్చేస్తున్నారని తెలిపారు. గౌరవ అతిథులుగా బొండా ఉమా మహేశ్వరరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఉపమేయర్ గోగుల రమణారావు తదితరులు హాజరవుతారని ఆత్కూరి రవికుమార్ తెలిపారు. నిర్వాహకులు ఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ మాట్లా డుతూ ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు దాదాపు 5వేల మందికి అన్నసమారాధన జరుగుతుందని తెలిపారు.

## మురికి కూపాలుగా వాల్వు గుంతలు

జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్ట ణంలో ఉపరితల జలాశయాలకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన వాల్వు గుంతలు మురికి కూపాలుగా మారాయి. మరికొన్ని చోట్ల చెత్త కుండీలను తలపిస్తున్నాయి. పట్టణం మొత్తం నీరు ఒక ప్రణాళికతో సరఫరా చేసేందుకు అక్కడక్కడా వాల్వులు ఏర్పాటు చేశారు. వీటికి ఏర్పాటు చేసిన సంపులు మురికి కూపాలుగా మారాయి. కొన్నిచోట్ల వాల్వుల నుంచి లీకవు తున్న నీరు సంపులోకి చేరి నిల్వ ఉంటోంది. చాలా కాలంగా ఉన్న వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు నీటిలో చేరుతున్నా పట్టించుకోవడంలేదు. నీళ్లు నిండుగా ఉండడంతో పందులు, కుక్కలు ఈ నీటిలోనే తిరుగుతూ కలుషితం చేస్తున్నాయి.

## పాత్రికేయుల సంక్షేమంపై ప్రధాన దృష్టి

### మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ



కరీంనగర్ : దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతపై ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంఘం, మీడియా అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన విలేకరులకు రెండు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ రూ.100కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతోపాటు తొలివిడతగా రూ.30 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో రాష్ట్రంలో 101 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం జర్నలిస్టులకు పింఛను అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య బీమా పథకంలో 16 వేల మందికి కేవలం ఆరు వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన వారు సైతం వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 26 మంది జర్నలిస్ట్‌ల పిల్లలకు నెలకు రూ.3000 చొప్పున ఉపకారవేతనం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్ల సమస్యకు త్వరలో మోక్షం లభిస్తుందని నారాయణ స్పష్టం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిరంతరం అభ్యసనం చేస్తేనే పది మందికి చెప్పే అవకాశం ఉంటుందన్నారు. అందులో భాగంగానే జర్నలిస్టులకు వృత్తిపరమైన శిక్షణ అవసరమన్నారు. మారుతున్న సమాజానికనుగుణంగా ప్రతి పాత్రికేయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడారు.

జడ్పీ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ నిరంతర విద్యార్థిగా ఉన్న వారికే సమాజంపట్ల అవగాహన ఉంటుందని, ఇది పాత్రికేయులకు అవసరమన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడారు. తొలుత తెలంగాణ అమరవీరులకు సమావేశం నివాళులర్పించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రవికుమార్, జిల్లా నాయకులు ఇస్మాయిల్, యుగంధర్, ఆదినారాయణ, ఎల్.శ్రీనివాస్, పి.రవీందర్, సీహెచ్.నరసింహారావు, కార్పొరేటర్లు కె.మురళి, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ పరీక్షలకు 208 మంది గైర్హాజరు

ఖమ్మం : ఖమ్మంలో జరిగిన ఐటీఐ పరీక్షల్లో మొత్తం 208మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి, పరీక్షల నిర్వహణ విజిలెన్స్ అధికారిణి విజేత తెలిపారు. నగరంలోని ప్రభుత్వ బాలికల ఐటీఐ, వాణి ఐటీఐ, యూలైక్ ఐటీఐ పరీక్ష కేంద్రాలను ఆమె సందర్శించారు. సెకండ్ సెమిస్టర్ ఫైనల్(డ్రాయింగ్) పరీక్షలు శనివారంతో ముగిశాయి.

ఉదయం జరిగిన పరీక్షకు మొత్తం 708మందికి గానూ 567మంది హాజరుకాగా 141మంది గైర్హాజరయ్యారు. సాయంత్రం జరిగిన పరీక్షకు మొత్తం 231మందికి గానూ 171మంది హాజరుకాగా 67మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు విజేత తెలిపారు.

## మొక్కల పెంపకాన్ని అలవాటుగా చేసుకోవాలి

కూసుమంచి : సమాజ మనుగడకు ఆధారం చెట్లు. అందుకే మొక్కల పెంపకాన్ని విద్యార్థులు అలవాటుగా చేసుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ విద్యార్థులకు సూచించారు.

కూసుమంచిలోని గ్లోబల్ రెయిన్‌బో పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులతో కలిసి తఫ్సీర్ ఇక్బాల్ పలు మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. మొక్కల పెంపకంతో ప్రయోజనాలను వివరించారు.

ఆయన అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు తగు సమాధానం ఇవ్వడంతో వారిని అభినందించారు.

ఖమ్మం గ్రామీణం సీఐ తిరుపతిరావు, కూసుమంచి ఎస్ఐ రఘు, ఎంపీడీవో విద్యాచందన, పాఠశాల ఛైర్మన్ మహ్మద్ రషీద్, కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్, ఖమ్మం నగరంలోని పిల్లల వైద్యడు కూరపాటి ప్రదీప్‌కుమార్, మహ్మద్ ఇంతియాజ్, సయ్యద్ ఖదీర్, అఫ్రిష్, విద్యావిభాగం బాధ్యులు శ్రీవిద్య, కిరణ్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మహిళల ఆరోగ్యకరమైన ఆహారాలు



ఆరోగ్యకరమైన ఆహారాలు అంటే సహజంగా పచ్చటి కూరగాయలు, ఆకు కూరలు, తాజా పండ్లు, గింజ ధాన్యాలు, పప్పులు మొదలైనవిగా వుంటాయి. అయితే, కొంత మంది మహిళలకు 30 సంవత్సరాల వయసు పైబడినవరికి విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలు కావాలి. వ్యాధులతో పోరాడటానికి, సంతానోత్పత్తికి, ఆరోగ్యకరమైన శరీరంకొరకు వీరికి ఈ ఆహారాలు ప్రధానం. మీరు కనుక 30 సంవత్సరాలుపైబడిన మహిళలైతే, విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చండి.

30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆహారం!

ఐరన్ అధికంగా - మహిళ ప్రతినెలా తన శరీరంనుండి పిరియడ్ కారణంగా కొంత ఐరన్ నష్టపోతుంది. ఐరన్ తగ్గితే అది మిమ్మల్ని బలహీనపరచి శరీరంలో రక్తహీనత ఏర్పరుస్తుంది. ఐరన్ అధికంగా వుండే ఆహారాలు, అలసట పొగొట్టి, రక్తహీనత, జుట్టు రాల టం, తలనొప్పి వంటివి కలిగించ కుండా వుంటాయి. పచ్చని కూరలు, ఆకు కూరలు, బచ్చలి, గోంగూర, బీన్స్ వంటి వాటిలో ఐరన్ అధికం. లివర్, టూనా చేప కూడా అధిక ఐరన్ కలిగి వున్నాయి.

పండ్లు - 30 సంవత్స రాలు పైబడిన మహిళకు పచ్చి లేదా తాజా పండ్లు మంచి పోషకాలనిస్తాయి. వీరికి ఐరన్, కాల్షియం రెండూ ప్రధానం. బొప్పాయి, బఠాణీ, ఆలివ్, స్ట్రాబెర్రీ, ఆరెంజ్, కేన్ బెర్రీలు జంక్ ఫుడ్ బదులుగా తినండి. ఆకలి, అలసట లను వదలాలంటే పండ్లు తినాలి

కాల్షియం - విటమిన్ డి, మెగ్నీషియంలతో ఇది వస్తుంది. 30 సంవత్సరాల పైన మంచి కార్బోహైడ్రేట్లు, కొవ్వులు మిమ్మల్ని రక్తపోటునుండి, గుండె జబ్బులనుండి కాపాడ తాయి. కొవ్వు తక్కువగా వున్న పాల ఉత్పత్తులు, గోంగూర, బచ్చలి, వేపిన చేపలుసల్మాన్, టూనా, కొవ్వు తక్కువవుండే జున్ను, గుడ్లు, వెన్నతీసిన పాలు , గింజలు తినాలి. జంతు సంబంధిత ప్రొటీన్లు శరీరంనుండి కాల్షియం తీసుకుంటాయి.

కనుక వీటిని తగ్గించండి. సాధ్యమైన మేరకు మొక్కల సంబంధిత ఆహారాలు తినాలి.

కొవ్వులు - చెడు కొల్లెస్టరాల్ తగ్గాలంటే మోనోశాట్యురేటెడ్ ఆహారాలు తినాలి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి రాకుండా చేస్తాయి.

బాదంపప్పులు, జీడిపప్పులు, బీఫ్, ఓట్ మీల్, పస్తా, బ్రౌన్ బ్రెడ్, వాల్ నట్స్, నువ్వులు, గుమ్మడి గింజలు మొదలైనవి మోనో శాట్యురేటెడ్ కొవ్వులు కలిగి వుంటాయి. మొక్క సంబంధిత నూనెలు ఆలివ్ నూనె, కెనోలా నూనె, గ్రేప్ సీడ్ నూనె, అవిసె గింజల నూనె మొదలైనవి కూడా 30 ఏళ్ళ మహిళలకు మంచివే.


ఈ వయసు మహిళలు, ఆహారం ఒకటే తీసుకుంటే చాలదు. శారీరక సౌష్టవం కొరకు క్రమం తప్పకుండా కొంత సమయం రోజూ వ్యాయామం కూడా చేయాలి. తగినంత నీరు తాగి శరీరంలోని మలినాలు విసర్జించాలి.

# డెంగ్యూ జ్వరానికి నివారణ మార్గాలు



డెంగీ అనేది ఒక వైరస్. 'ఈడిస్ ఈజిప్టై' అనే ఒక రకం ఆడదోమ కుట్టడం ద్వారా ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటుంది. ఈ వైరస్ జీవితచక్రమం దోమల నుంచి మనుషులకు, మనుషుల నుంచి దోమలకు ఇది ఒక విష వలయంలా ఉంటుందన్నమాట. దోమ, దోమ కుట్టిన 5 నుంచి 6 రోజులకు జ్వరం ప్రారంభమవుతుంది. పగలు కుట్టే దోమల వల్ల ఈ విషజ్వరం వ్యాపిస్తుంటుంది. దోమలకు ఆవాసం: నిలువ నీళ్లల్లో ఈడిస్ ఈజిప్టై దోమ గుడ్లు పెడుతుంది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, అండర్‌గ్రౌండ్ ట్యాంకులు, కూలర్లు, ఇంట్లోని పాత్రలు, ఫ్లవర్‌వాజులు, నీటి కుండీలు, పాతటైర్లు, పనికిరాని పడేసిన బాటిళ్లు, పాత్రలు, డబ్బాలు... ఇలా ఎక్కడ నీళ్లు నిలువ ఉండటానికి అవకాశం ఉంటే అక్కడ ఈ దోమ గుడ్లు పెడుతుంది. ఈ నీళ్ల నుండి వారం, పది రోజుల్లో లక్షలాది దోమలు తయారవుతాయి. ఇవి చల్లగా ఉండే, నీడగా ఉండే ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకుంటాయి. అంటే మన ఇళ్లల్లో కర్టెన్ల వెనకా, తలుపుల వెనకా, గోడల మాటన విశ్రమించి మధ్యాహ్నం, సాయం సమయాలలో కుట్టడం ప్రారంభిస్తాయి. సాధారణంగా ఈ దోమలు అరమైలు కంటే ఎక్కువ దూరానికి తిరగలేవు. అయితే బస్సుల్లో, రైళ్లల్లో, విమానాల్లో ఇతర వాహనాల్లో చేరి ఎంతదూరమైనా వెళ్తాయి. డెంగీ జ్వరమని ఆనుమానించినప్పుడు ఆందోళన చెందకుండా వైద్యుని సలహా తీసుకోవడం తప్పనిసరి. అవసరాన్ని బట్టి వైద్యులు రక్తపరీక్షలు చేయించి, చికిత్స ఇస్తారు. డెంగీ లక్షణాలు : 2 నుంచి 7 రోజుల వరకూ జ్వరం తగ్గకపోవడం ఒళ్లంతా తీవ్రమైన నొప్పులుగా ఉండటం (కండరాలలో, కీళ్లలో, తలలో విపరీతమైన నొప్పి వస్తుంటుంది) చర్మంపై ఎర్రటిమచ్చలు ర్యాష్‌లాగా కనిపించడం తెల్ల రక్తకణాలు బాగా పడిపోవడం (ఇది రక్తపరీక్షలో తెలుస్తుంది) హిమోగ్లోబిన్ 16 శాతం కంటే ఎక్కువ ఉండటం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గిపోవడం (రక్తపరీక్షలో తెలుస్తుంది) ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా బాగా తగ్గిపోతుంది. వీటి సంఖ్య సాధారణంగా 1.5 లక్షల నుంచి 4.5 లక్షలు ఉండాలి. కానీ... డెంగీ వ్యాధిలో ప్లేట్‌లెట్స్ సంఖ్య బాగా తగ్గిపోతుంది. ప్లేట్‌లెట్స్ అనేవి రక్తస్రావం జరగకుండా ఆపే కణాలు. అవి తగ్గడం వల్ల శరీరం లోపలి భాగాల్లో రక్తస్రావం జరిగి, అది ప్రమాదకరమైన పరిస్థితికి దారితీయవచ్చు. జ్వరం వచ్చిన మూడో రోజు నుంచి రెండో వారాంతం వరకు ఎప్పు డైనా ఇలా జరగవచ్చు. (అయితే మొదటివారం లోనే ఇది కనిపించే అవకాశాలు ఎక్కువ). ఇది ప్రమాదకరమైన దశ. ఈ సమయంలో రోగిని పర్య వేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి. చికిత్స: లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. రోగికి బాగా విశ్రాంతినివ్వాలి ఈ జ్వరానికి యాంటీబయాటిక్స్ పనిచేయవు. (కానీ సెకండరీ ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు దాన్ని నియంత్రించడానికి తగిన యాంటిబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది). ఐవీ ఫ్లుయిడ్స్ ఇచ్చి బీపీని పడిపోకుండా చూసుకోవడం అవసరం. పారాసిటమాల్ మాత్రలు డాక్టర్ల సూచన మేరకు ఇవ్వాలి పథ్యం అవసరం లేదు. అయితే తాజాగా, వేడిగా ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. జ్వరం రెండు నుంచి ఏడు రోజుల్లో పూర్తిగా తగ్గిపోతుంది. జ్వరం తగ్గినా... తీవ్రమైన కడుపునొప్పి, మలం నల్లగా రావడం, చర్మంలో ఎర్రటి మచ్చలు, ముక్కు నుంచి రక్తం కారడం, ఒళ్లు చల్లబడటం, విపరీతంగా చెమటపట్టడం... ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. వీటిని ప్రమాద సూచికలుగా గుర్తించాలి. వెంటనే ఆసుపత్రిలో చేర్పించి వైద్యులతో చికిత్స ఇప్పించాలి. చికత్సతో పాటు డెంగీ పేషంట్స్ ఫుడ్ డైట్ లో ఫాలో అవ్వాలి. ఈ లక్షణాలున్నప్పుడు సరైన ఆహార నియాలమాలు పాటించగలిగితే శరీరంలో మరే ఇతర భాగాలకు హాని కలగకుండా పూర్తి శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీరు ఈ డెంగీ ఫీవర్ నుండి త్వరగా కోలుకోవడానికి ఈ ఆహారాలు బాగా సహాయపడుతాయి. డేంగీ లక్షణాలున్నవారు వీటిని ఖచ్చితంగా తినాలనే నియమం లేదు. కానీ వీటిని తీసుకోవడం వల్ల డెంగీ పేషంట్స్ కు కోలుకోవడానికి గొప్పగా సహాయపడుతాయి. మరి అటువంటి ఆహారాలేంటో ఒకసారి చూద్దాం...

**ఆరెంజ్:** డెంగీ రోగికి ఒక మంచి ఆహారం సిట్రస్ పండ్లు, ఆరెంజ్ జ్యూస్ మరియు పండ్లలో పుష్కలమైన విటిమిన్ సి మరియు శక్తి నిండి ఉంటుంది. ఆరెంజ్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల, ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. యూరినరీ అవుట్ పుట్ ను మెరుగుపరిచి యాంటీబాడీస్ ప్రోత్సహించి రోగి త్వరగా కోలుకొనేందుకు సహాయపడుతుంది.



**బొప్పాయి:** డెంగ్యు పేషంట్స్ కు బొబ్బాయి ఆకులు చాలా మంచిదని డాక్టర్స్ మరియు నిపుణులు సూచిస్తుంటారు. అందుకు 2తాజా బొప్పాయి ఆకులను తీసుకొని, వాటిని మెత్తగా పేస్ట్ చేసి, వాటి నుండి జ్యూసును తీసి, ప్రతి రోజూ ఉదయం మరియు రాత్రి రెండు చెంచాల జ్యూస్ ను డెంగ్యూ రోగికి ఇచ్చినట్లైతే రోగి త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంది. డెంగీ ఫీవర్ కు ఇది ఒక బెస్ట్ హోం రెమడీ.

**గంజి:** ఈ ప్రాణాంతక వైరస్ తో పోరాడాలంటే డెంగీ రోగికి ఒక బెస్ట్ ఫుడ్ గంజి. గంజి తాగడం వల్ల పేషంట్ లో కొంత శక్తిని, బలాన్ని నింపడానికి సహాయపడుతుంది. గంజి తాగడానికి, మింగడానికి చాలా తేలికగా ఉంటుంది. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

**హెర్బల్ టీ:** డెంగీ ఫీవర్ తో బాధపడుతున్న వారు, ఈ ఫీవర్ ను తగ్గించుకోవడానికి ఒక మంచి మార్గం నేచురల్ హెర్బల్ టీ తాగడమే. ఈ హెర్బల్ టీ అల్లం మరియు యాలకులతో తయారు చేయబడి ఉంటుంది. ఇది చాలా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇది డెంగ్యు పేషంట్స్ కు ఒక మంచి ఆహారం.

**కొబ్బరి బోండాం:** డెంగీ ఫీవర్ తో పోరాడుతున్నప్పుడు, పేషంట్ ఎంత ఎక్కువగా కొబ్బరి బోండాం తాగితే అంత మంచిది. కొబ్బరి నీళ్ళు శరీరం ద్వారా కోల్పోయిన ఎలెక్ట్రోలైట్స్ మరియు ఇతర ట్రేస్ మినిరల్స్ ను నింపి శరీరంను డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది.

**వెజిటేబుల్ జ్యూస్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడుతున్న పేషంట్స్ కు ఒక మంచి ఆహారం తాజాగా ఉండే క్యారెట్, కీరదోస జ్యూస్ లు మరియు గ్రీన్ లీఫీ వెజిటేబుల్. నిపుణుల ప్రకారం మనుషులకు కావల్సిన పుష్కలమైన న్యూట్రీషియన్ వీటి ద్వారా అందుతుందని, దాంతో పేషంట్స్ త్వరగా కోలుకుంటారని సూచిస్తుంటారు.

**పండ్ల రసాలు:** డెంగ్యు పేషంట్స్ కు చాలా ఆరోగ్యకరమైన ఆహారం విటమిన్ సి ఫుడ్స్. రోగి యొక్క రోగనిరోధక శక్తిని పెంపొంధించుకోవడానికి విటమిన్ సి బాగా సహాయపడుతుంది మరియు అడ్రినల్ హార్మోన్స్ నిర్మాణం కోసం ఇది చాలా ముఖ్యమైనవి.స్ట్రాబెర్రీ, జామకాయ,కివి మరియు బొప్పాయి వంటి సి విటమిన్ ఆహారాలు లైఫో సైట్స్ ఉత్పత్తిలో సహాయపడుతాయి . ఇది కూడా బాక్టీరియా మరియు వైరస్ మీద ప్రత్యక్షప్రభావం కలిగి ఉంటుంది.

**ప్రోటీన్ రిచ్ ఫుడ్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడే వారికి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ చాలా అవసరం. పాలు, డైరీప్రొడక్ట్స్, గుడ్లు వంటివి చాలా ముఖ్యం. ఈ వైరస్ తో పోరాడాలంటే డెంగ్యు పేషంట్ చేపలు మరియు చికెన్ కూడా తినడం వల్ల సహాయపడుతుంది.

**సూప్స్:** డెంగ్యు ఫీవర్ తో బాధపడే వారికి కావల్సిన శక్తిని, బలాన్ని అందివ్వడానికి సూప్స్ చాలా బాగా ఉపయోగపడుతాయి. జాయింట్ పెయింట్స్, కండరాల నొప్పుల నివారించడానికి, పేషంట్స్ లో ఆకలిని మరియు రుచిని కలిగించడానికి ఇవి బాగా సహాయపడుతాయి.

**నిమ్మరసం:** డెంగ్య ఫీవర్ తో బాధపడేవారిలో శరీరంలోని హానికర వైరస్ మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి నిమ్మరసం బాగా సహాయపడుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఉండే వైరస్ మూత్రం ద్వారా బయటకు విసర్జింపబడుతుంది. మరియు శరీరంలోకి వైరస్ చేరికను తగ్గిస్తుంది.

# రుగ్మతలకు దివ్యౌషధం !



వేసవి కాలం వచ్చిందంటే చాలు కర్బూజాలు, మామిడి, పుచ్చకాయలు దర్శనమిస్తుంటాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకొదగ్గవి మాత్రం కర్బూజ పండ్లు. ఇవి మామిడి పళ్లంత రంగూ రుచీ ఉండవు, పుచ్చకాయలంత ఆకర్షణీయంగానూ కనిపించవు. అందుకే చాలామంది దృష్టి వీటి మీదకు పోదు. కాని కర్బూజ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. పుచ్చకాయలో శక్తి చాలా తక్కువ. ప్రొటీన్ తక్కువ. కొవ్వు తక్కువ. కొలెస్టరాల్ అసలు ఉండదు. పిండి పదార్థాలు ఎక్కువ. పీచు పదార్థాలు ఎక్కువ. సోడియం తక్కువ. విటమిన్లలో విటమిన్-ఎ, ఫోలేట్, విటమిన్-సిలు ఎక్కువ. రాబోయే వేసవి కాలంలో ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదట ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా ఈ కాలంలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. ఎ, బి, మరియు సి విటమిన్లు , పొటాషియం పుష్కలంగా ఉండే పుచ్చకాయ నుంచి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయి. ఇంకా చెప్పాలంటే తక్కువ కెలోరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయి. పుచ్చకాయ జూస్ తాగేందుకు అనువైన పానీయం. ఎందుకంటే, అందులో 92% నీరు ఉంటుంది, పైగా కొలెస్ట్రాల్ లాంటివి అందులో ఉండవు.



అది వెంటనే తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఎందుకంటే నీటిని కలిగి ఉండడం వల్ల. బి విటమిన్లు శరీరానికి శక్తినందిస్తే.. పొటాషియం గుండెకు మేలు చేస్తుంది. వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం అయిపోకుండా కాపాడుతుంది. మీరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం. పుచ్చకాయలో కొన్ని యాంటీ ఆక్సిడెంట్లు నిండి ఉన్నాయి.

ఇది పుచ్చకాయలు విరివిగా దొరికే కాలం. మృదువుగా, తీయగా, రసపూరితమైన పుచ్చకాయ ఈ వేసవికి చాలా ఉపయోగకరమైనది. వాటిని తింటే దాహం తీరిపోతుంది. అందులో సందేహం లేదు. కానీ, వాటిలో యాంటీ ఆక్సిడెంట్‌లు పుష్కలంగా ఉన్నాయన్న సంగతి మీకు తెలుసా?

**1. పురుష హార్మోనులను రెట్టింపు చేస్తుంది:** వేసవి తాపాన్ని తగ్గించే పుచ్చకాయ (తర్బూజా)లో ఉండే లైకోపీన్ అనే పదార్థం పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తిని పెంచుతుందని తాజా పరిశోధనల ద్వారా తెలుస్తోంది. అంతేగాకుండా ఈ లైకోపీన్ వీర్యకణాలు ఎక్కువసేపు సజీవంగా ఉండేలా కూడా చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. మామూలుగా పుచ్చకాయలో 92 శాతం నీళ్లే ఉంటాయి. అందులోని 8 శాతం లైకోపీన్ మాత్రం వీర్యవృద్ధిని పెంచటమేగాకుండా ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో సులక్షణాలను కలిగి ఉంది.


**2. బ్లాక్ హెడ్స్** : చర్మ రక్షణలో బాగంగా ముఖం, ముక్కు మీద ఏర్పడే బ్లాక్ హెడ్స్ ను తొలగించడం సహాయపడుతుంది.


**3. గుండెకు** : గుండెపోటు రిస్కును పుచ్చకాయతో తగ్గించుకోవచ్చు. పుచ్చకాయలో ఉండే ఫోలేట్‌వల్ల, విటమిన్-బి6వల్ల మహిళల్లో గుండె పోటు సంఘటనలు దాదాపు 50శాతం తగ్గినట్లు అధ్యయనాల్లో తేలింది. శరీరానికిహానికరమైన కొలెస్ట్రాల్ ఏర్పడటాన్ని అడ్డుకుంటాయి.

**4. వద్ధాప్యం:** వృద్ధాప్య ఛాయలను పోగొడుతుంది: వాటర్ మెలోన్ లో ఉండే లైకోపిన్, విటమిన్ సి మరియు విటమిన్ ఎ శరీరంలోని ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో బాగా సహాయపడుతుంది. అంలాగే యాంటీఆక్సిడెంట్స్ కూడా

ముడతలను, కళ్ళ కింద చారలను తొలగిస్తుంది.

**5. కీళ్ళ నొప్పులు:** బలమైన కీళ్ళ కోసం: దోసకాయలోని సిలికా కీళ్ళ జాయింట్లను, సహాయపడే కణజాలాలకు పటిష్టం చేయడానికి బాగా సహాయపడుతుంది. శరీరంలో యూరిక్ ఆమ్లం పెరుకోవడం ద్వార వచ్చే కీళ్ళ జబ్బులకు కీర రసంలో క్యారెట్ రసం కలిపి తాగితే ఎంతో మంచిది. ఆర్థరైటిస్ మరియు గౌట్ నివారణకు: ఆర్థరైటిస్ మరియు గౌట్ నొప్పి నివారణకు ఉపశమనం కలిగించే యూరిక్ ఆమ్లస్థాయిని





తగ్గిస్తుంది. ఎగ్జిమ , గౌట్ రోగులు క్రమం తప్పకుండ కీర రసం తీసుకోవడం వల్ల పలితం ఉంటుంది.

**6.ఫ్లూ:** మనందరికి తెలుసు జలుబు, దగ్గు, జ్వరం ఇటువంటి సాధారణ జబ్బుల నుండి బయటపడాటానికి వ్యాధినిరోధక శక్తి పెంచుకోవడానికి, సరైన ఆహార, పానియాలు తీసుకోవాలని. ఐతే అందులో కూడా ఫ్లూ నివారణకు సరైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అటువంటి సమయంలో పుచ్చకాయ బాగా సహాయపడుతుంది. ముక్కు మరియు గొంతు, మ్యూకస్ పొర యొక్క వాపు కూడా దోసకాయ గింజలు తగ్గిస్తుంది. దోసకాయ గింజలను పొడి చేసి నీటిలో కలిపి త్రాగడం వల్ల ఈ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు.

**7. బరువు తగ్గడానికి:** కాని కర్బూజ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. కొవ్వు పదార్థాలు అత్యంత తక్కువగానూ, పీచు పదార్థాలు అధికంగానూ ఉండే ఈ పండు బరువు తగ్గాలనుకునే వారికి వరం లాంటింది.

**8. కేశ సంరక్షణకు:** పుచ్చకాయలో ఉండే సిలికాన్ మరియు సల్ఫర్ జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడుతుంది. పాలకూర, క్యారెట్ రసాలకు కాస్త కీర రసం కలపి తరచు తాగితే శిరోజాలు చక్కగా పెరుగుతాయి.

**9. పళ్ళు మరియు మంచి చిగుళ్ళ ఆరోగ్యానికి:** దంతాల ఆరోగ్యానికి మరియు చిగుళ్ళ నుండి రక్తం కారుట, దంత క్షయం వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి పుచ్చకాయ రసం చాలా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆరోగ్యకరంగా ఉంచుతుంది.

**10. క్యాన్సర్:** పుచ్చకాయలో ఎరుపు రంగుకు కారణమైన లైకోపీన్ అనే కెరటినాయిడ్ పదార్థం ఉంటుంది. ఇది క్యాన్సర్లను రానివ్వకుండా కాపాడటమే కాకుండా గుండె జబ్బులను, మ్యాక్యులర్ డీజెనరేషన్‌ను (కంటిలోపలి పొర క్షీణించి పోవటం) సైతం నిరోధిస్తుంది. క్యాన్సర్ నివారణకోసం పుచ్చకాయను వాడుకోవచ్చు.

పుచ్చకాయలో బీటాకెరోటిన్ ఎక్కువ మొత్తాల్లో ఉంటుంది కాబట్టి క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తుంది. ముఖ్యంగా గొంతు, ఊపిరి తిత్తుల క్యాన్సర్లను, స్వరపేటిక క్యాన్సర్లను పుచ్చకాయలోని బీటా కెరోటిన్ గణనీయంగా నిరోధించినట్లు అమెరికన్ క్యాన్సర్ సొసైటీ నివేదికల్లో ప్రచురించింది. మరో ఆసక్తికరమైన అంశం ఉంది. ఇదే బీటాకెరోటిన్ పదార్థాన్ని సప్లిమెంట్ల రూపంలో వాడినప్పుడు ఈ ప్రయోజనం కనిపించలేదు.

# చిత్రభాను

## 'అర్జున్ రెడ్డి' ట్రైలర్

### డిఫరెంట్ యాటిట్యూడ్‌తో



'పెళ్లి చూపులు' సినిమా ద్వారా తనకంటూ ఓ స్పెషల్ ఐడెంటిటీ సంపాదించుకున్న విజయ్ దేవరకొండ త్వరలో 'అర్జున్ రెడ్డి' అనే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆగస్టు 25న ఈ చిత్రం విడుదలవుతోంది. తాజాగా థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. మూడు నిమిషాల నిడివి ఉన్న ట్రైలర్ ద్వారా హీరో విజయ్‌లోని కొత్త కోణాన్ని దర్శకుడు సందీప్ వంగ ఆవిష్కరించినట్లుగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో విజయ్ మెడికల్ స్టూడెంట్ గా కనిపించబతున్నాడు. కోపాన్ని నియంత్రించుకోలేని వ్యక్తిగా ఒక డిఫరెంట్ యాటిట్యూడ్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ప్రణయ్ వంగా మాట్లాడుతూ.. "హీరోహీరోయిన్లు విజయ్ దేవరకొండ-షాలినిలు అందించిన సపోర్ట్ తోనే హైద్రాబాద్, డెహ్రాడూన్, మంగళూరు, న్యూఢిల్లీ మరియు ఇటలీ వంటి ప్రదేశాల్లో షూటింగ్ చేయగలిగాం. ఇంటెన్స్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న అర్జున్ రెడ్డి చిత్రాన్ని నైజాంలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ ఫిలింస్‌తో పాటు కె.ఎఫ్.సి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 25న విడుదల చేయనుండడం చాలా సంతోషంగా ఉంది. ఎగ్జిక్యూషన్-కెమెరా వర్క్-సౌండ్ డిజైన్ "అర్జున్ రెడ్డి" చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి" అన్నారు. విజయ్ దేవర కొండ, షాలిని, జియా శర్మ, ప్రియదర్శి, కమల్ కామరాజు, సంజయ్ స్వరూప్, కాంచన ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రానికి సౌండ్ మిక్సింగ్ః రాజక ృష?న్, సౌండ్ డిజైన్ః సింక్ సినిమా, వి.ఎఫ్.ఎక్స్ః హరిక ృష?, సాహిత్యంః అనంత శ్రీరాం, రాంబాబు గోసాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ః క ృష? వడ్డేపల్లి, మ్యూజిక్ః రథన్, కెమెరాః రాజ్ తోట, ఎడిటింగ్ః శశాంక్, నిర్మాతః ప్రణయ్ వంగా, రచన, దర్శకత్వంః సందీప్‌రెడ్డి వంగా.

## యాక్షన్, ఫన్, రొమాన్స్, థ్రిల్.....

## నితిన్ 'లై' ట్రైలర్ సూపర్బ్



నితిన్ హీరోగా వెంకట్ బోయనపల్లి సమర్పణలో 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై. లిమిటెడ్ పతాకంపై హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లై' (లవ్ ఇంటెలిజెన్స్ ఎన్‌మిటి). రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రీ రిలీజ్ ఫంక్షన్ శనివారం హైదరాబాద్‌లోజరిగింది. ఈ సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజైన తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా సినిమాలో నితిన్ లుక్ సరికొత్తగా ఉంది. 'లై' మూవీ యాక్షన్ ప్యాక్డ్ గా ఉండబోతోందని తెలుస్తోంది. దీంతో పాటు ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసే ఫన్ ఎలిమెంట్స్, యువతను ఆకట్టుకునే రొమాంటిక్ ఎలిమెంట్స్ లాంటి వాటికి థ్రిల్ జోడించి ఎంతో ఆసక్తికరంగా సినిమా ఉండబోతోందని స్పష్టమవుతోంది. నితిన్, మేఘా ఆకాష్, యాక్షన్ కింగ్ అర్జున్, శ్రీరామ్, రవికిషన్, ప ృథ్వీ, బ్రహ్మాజీ, తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: యువరాజ్, సంగీతం: మణిశర్మ, ఎడిటింగ్: ఎస్.ఆర్.శేఖర్, డాన్స్: రాజు సుందరం, ఫైట్స్: కిచ్చా, పాటలు: క ృష?కాంత్, లైన్ ప్రొడ్యూసర్: హరీష్ కట్టా, సమర్పణ: వెంకట్ బోయనపల్లి, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: హను రాఘవపూడి.

## 'బిగ్ బాస్' ప్రైజ్‌మనీ ప్రకటించిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ జూ ఎన్టీఆర్ హోస్ట్ చేస్తున్న 'బిగ్ బాస్' తెలుగు రియాల్టీ షో విజయవంతంగా మూడో వారంలోకి అడుగు పెట్టింది. బిగ్ బాస్ ఇస్తున్న ఊహించని టాస్క్‌లతో షో విభిన్నంగా సాగుతోంది. ఎన్టీఆర్ హోస్ట్ చేస్తున్న వీకెండ్ షోలకు వీక్ డే షోల కంటే ఎక్కువ రెస్పాన్స్ వస్తోంది. శనివారం(ఆగస్టు 5)న 'బిగ్ బాస్' తెలుగు షో మరో కొత్త లెవల్‌కి చేరుకుంది. ఈ రోజు ఎన్టీఆర్ అతి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఈ ప్రకటన ద్వారా ఇటు ఆడియన్స్‌లో ఆసక్తి పెంచడంతో పాటు అటు షోలో పాల్గొన్న పోటీ దారుల్లో గేమ్ మరింత కసిగా ఆడాలనే ఉత్సాహాన్ని నింపారు. బిగ్ బాస్' షో అలా సాగిపోతోంది..., చివరకు ఎవరో ఒకరు విజేతగా నిలుస్తారనే విషయం తెలుసు కానీ, విజేతలకు ఏం గిఫ్ట్ ఇస్తారు? ఎంత అమౌంట్ ప్రైజ్ మనీగా ఇస్తారు? అనే విషయాలు మాత్రం ఇప్పటి వరకు అఫీషియల్‌గా వెల్లడించలేదు. ఎట్టకేలకు ఇందుకు సంబంధించన వివరాలు ప్రకటించారు ఎన్టీఆర్. విజేతలకు రూ. 50 లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీదారుల్లో ఉత్సాహం 'బిగ్ బాగ్' షో ప్రైజ్ మనీ వివరాలు ప్రకటించగానే పోటీ దారుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ డబ్బు గెలిస్తే ఏం చేస్తారు? అనే ప్రశ్నకు పోటీ దారుల నుండి సమాధానాలు రాబట్టారు ఎన్టీఆర్. సొంతిల్లు కొనుక్కుంటామని కొందరు, అమ్మ చేతిలో పెడతామని మరికొ కొందరు, ఇన్వెస్ట్ చేస్తామని కొందరు ఇలా రకరకాలుగా సమాధానం చెప్పారు. బిగ్ బాస్ పోటీ దారు కత్తి కార్తీక 'బిగ్ బాస్' ఇంట్లో రాఖీ సెలబ్రేషన్స్ నిర్వహించింది. అందరికీ రాఖీ కట్టి వారి దీవెనలు అందుకుంది. అదే సమయంలో ప్రతి ఏటా తన ఇంటి వద్ద జరిగే రాఖీ సెలబ్రేషన్స్ తలుచుకుని, ఇపుడు తన అన్నలకు, తమ్ముళ్లకు దూరంగా ఉండటం బాధా ఉందంటూ కాస్త ఎమోషన్ అయి ఏడ్చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బిగ్ బాస్ ఇంటి సభ్యులతో ఓ ఫన్నీ గేమ్ ఆడించారు. మనిషిలోని అవ లక్షణాలైనా అహకారం, కోపం, చాడీలు చెప్పడం, కన్నింగ్... ఇలాంటి 20 రకాల లక్షణాలు ఎవరిలో ఎలాంటి లక్షణాలు ఉన్నాయి అనే విషయాలను హౌస్ మేట్స్ ద్వారానే చెప్పించేలా చీటీల గేమ్ ఆడించారు. ఈ గేమ్ సరదాగా, ఇంట్రెస్టింగ్‌గా సాగింది.



## నాన్న కలల్ని నాలో చూసుకుంటున్నాడు!

**ప్రతి సినిమాను ఓ పాఠంలా భావిస్తాను. నాకు తెలియని కొత్త విషయాల్ని నేర్చుకుంటూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నాను. కమర్షియల్ పంథాలో జనరంజకమైన సినిమాలు చేయాలన్నదే నా లక్ష్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం జయ జానకి నాయక. బోయపాటి శ్రీను దర్శకుడు. మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మాత. ఈ నెల 11న ప్రేక్షకులముందుకు రానుంది.**

**-జయ జానకి నాయక అంటూ సినిమాకు కవితాత్మకమైన టైటిల్‌ను పెట్టారు. కథా నేపథ్యమేమిటి?**

ప్రాణప్రదంగా ప్రేమించిన అమ్మాయి కోసం ఎంతదూరమైనా వెళ్లే ధీరోదాత్తుడైన యువకుడి కథ ఇది. పవిత్రమైన ప్రేమకు ప్రతీకలా కథ సాగుతుంది. సాఫల్యవైఫల్యాలకు అతీతంగా ప్రేమబంధాన్ని కలకాలం హ ృదయంలో నిలుపుకోవాలనే ఉదాత్తమైన అంశానికి అందమైన ద ృశ్యరూపంలా వుంటుంది. కుటుంబ అనుబంధాల నేపథ్యంలో యాక్షన్ ప్రధానంగా చిత్ర కథ నడుస్తుంది.

**-ఈ ప్రేమకథలో మీకు కొత్తగా అనిపించిన పాయింట్?**

ఇప్పటివరకు ఎవరూ స్ప ృశించని కొత్త కథాంశమిది. స్క్రిప్ట్ విన్నప్పుడే విజయం తథ్యమనే భావన కలిగింది. హ ృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో పాటు చక్కటి కమర్షియల్ హంగులు వుంటాయి. కెరీర్ కీలక సమయంలో ఇలాంటి గొప్ప కథ దొరుకడం అద ృష్టంగా భావిస్తున్నాను.

**-విడుదలకు ముందే ఈ సినిమా మంచి హైప్ స ృష్టించుకోవడం ఎలా అనిపిస్తున్నది..?**

నిర్మాణదశలోనే ఈ సినిమా అందరి ద ృష్టినీ ఆకట్టుకున్నది. వందకు వెయ్యిరెట్లు ప్రేక్షకుల అంచనాల్ని అందుకునే చిత్రమవుతుందనే నమ్మకమున్నది.

**-మీరు నటించిన గత రెండు చిత్రాలు ఆశించిన ఫలితాల్ని సాధించలేదు. ఈ సినిమా విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకున్నారు?**

ఈ సినిమా కోసం వందశాతం శ్రమించాను. లుక్స్‌తో పాటు సంభాషణలు పలికే విధానంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. శారీరక దారుఢ్యం కోసం ఫిట్‌నెస్‌పై ద ృష్టిపెట్టాను. షూటింగ్ చేస్తున్నప్పుడు ఈ సినిమా నా కోసమే రాసిపెట్టుందేమో అనిపించింది. నన్ను నేను నిరూపించుకోవాలనే తపనతో పనిచేశాను. ఇక జయాపజయాల గురించి నేను పెద్దగా పట్టించుకోను. నా నుంచి శుక్రవారం మంచి సినిమా రావాలని కోరుకుంటాను. సోమవారం వచ్చే సరికి దాని గురించి మరచిపోతాను.

**-బోయపాటి శ్రీను దర్శకత్వంలో పనిచేయడం ఎలా అనిపించింది?**

ఒక సోదరుడిలా ఆయన నాతో కలిసిపోయారు. షూటింగ్ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. భావోద్వేగాల్ని ఎలా పండించాలి? ప్రేక్షకుల్ని మెప్పించేలా సెటిల్డ్‌గా ఎలా నటనను ప్రదర్శించాలి? అనే విషయాల్లో బోయపాటి సూచనలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

**-మీ కెరీర్ కోసం నాన్న బెల్లంకొండ సురేష్ ఎంతగానో తపన పడుతున్నారు. మీరు ఎంచుకునే సినిమాల విషయంలో ఆయన ఎలాంటి సలహాలిస్తారు?**

నాన్నగారు కథ విని బాగుందో లేదో చెబుతారు. సినిమా చేయాలా?వొద్దా? అనే నిర?యాన్ని నాకే వదిలివేస్తారు.మంచి కథ దొరికినప్పుడు కష్టపడాలని చెబుతారు. తన కలల్ని నాలో చూసుకుంటూ నాన్న నా కెరీర్ కోసం కష్టపడుతున్నారు. ఏ ఫీల్డ్‌లోనూ మీ నాన్నలాంటి వారుండరు. అలాంటి తండ్రి దొరుకడం నీ అద ృష్టం అని నా మిత్రులు ఎప్పుడూ అంటుంటారు.

**-కెరీర్ ఆరంభం నుంచి సీనియర్ కథానాయికలతో జత కడుతున్నారు. ఈ సినిమాలో రకుల్‌ప్రీత్‌సింగ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్...?**

మనకంటే సీనియర్స్‌తో కలిసి పనిచేయడం వల్ల నటనలో మరింత పరిణతి కనబరిచే అవకాశం దక్కుతుంది. ఈ సినిమాలో రకుల్‌ప్రీత్‌సింగ్ అభినయానికి ఆస్కారమున్న అదుతేమైన పాత్రను పోషించింది. మా ఇద్దరి జోడీ అందరిని అలరిస్తుంది.

**-మీ సంస్థలో ఇతర హీరోల సినిమాలకు విరామమిచ్చారెందుకని..?**

వచ్చే ఏడాది మా సంస్థలో బయటి హీరోలతో రెండు భారీ చిత్రాల్ని నిర్మించబోతున్నాం. అందుకు సంబంధించిన కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. ఆ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన వివరాల్ని త్వరలో వెల్లడిస్తాను.

**-శ్రీవాస్ దర్శకత్వంలో మీరు నటిస్తున్న తాజా చిత్రం గురించి...?**

ఆ సినిమాకు సంబంధించిన ఇరవైరోజుల షెడ్యూల్ పూర్తయ్యింది. ఇదివరకు ఎప్పుడూ చూడని కొత్త జోనర్‌లో సినిమా వుంటుంది.

ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్ చాలా ట్క్రస్టైలిష్‌గా వుంటాయి.

**-ప్రేమకథా చిత్రమని చెబుతూనే ఇందులో ఐటెంసాంగ్‌తో పాటు అన్ని కమర్షియల్ హంగుల్ని మేళవించారెందుకని...?**

నాకు స్టార్‌డమ్ లేదు. అభిమానగణం కూడా పెద్దగా లేరు. నా సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువకావాలంటే తప్పకుండా అన్ని కమర్షియల్ హంగులూ వుండాల్సిందే.

ఇందులో కేథరిన్ ఓ ప్రత్యేక గీతంలో నర్తించింది. ఆ పాటను ఐటెంసాంగ్‌గా భావించడానికి వీల్లేదు.

# ప్రశ్నార్థకంగా విద్యార్థుల జీవితాలు



బాగ్‌లింగంపల్లి: విద్యార్థులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.చెరుకు సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సుందరయ్య కళానిలయంలో నిర్వహించిన తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలో ఆయన మాట్లాడారు.

తెలంగాణ ఏర్పడితే విద్యార్థుల జీవితాలు బాగుపడుతాయని, నాణ్యమైన ప్రభుత్వ విద్య అందుతుందనుకుంటే పాలకులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలతో కుమ్మక్కై ప్రభుత్వ విద్యను నాశనం చేస్తున్నారన్నారు. నాలుగు వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు రంగం సిద్ధం చేయడం దుర్మార్గమన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దోపిడీ పెరిగిందని, దీని వెనుక ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ప్రజాగాయని విమలక్క మాట్లాడుతూ... కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లోనే బందీ అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బహుజన రచయిత పసునూరి రవీందర్, టీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు సందీప్‌చమర్ తదితరులు పాల్గొన్నారు. టీఎస్‌యూ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా నీల వెంకటేష్, ఎండీ ఇజాజ్, అధికార ప్రతినిధిగా వంగ భాస్కర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అయేషా కేసు పునర్విచారిస్తాం : డీజీపీ

గుంటూరు: దారుణహత్యకు బీ ఫార్మసీ విద్యార్థిని అయేషా కేసును పునర్విచారణ చేస్తున్నట్లు డీజీపీ సాంబశివరావు తెలిపారు. అయేషా తల్లి సిట్‌తో విచారణ జరిపించాలని కోరారని.. దీనిపై అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. గతంలో సేకరించిన ఆధారాలతో పాటు కొత్త సాక్షాలను సేకరిస్తామన్నారు.న్యాయస్థానం సూచనల ఆధారంగానే దర్యాప్తు సాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కేసులో తప్పు చేసిన వారెవరూ తప్పించుకోలేరని డీజీపీ అన్నారు.

# కొలంబో టెస్ట్‌లో భారత్ ఘనవిజయం



కొలంబో: శ్రీలంకను వాళ్ల గడ్డపై వరుసగా రెండో టెస్ట్ సిరీస్‌లోనూ ఓడించింది టీమిండియా. 22 ఏళ్ల తర్వాత 2015లో తొలిసారి విరాట్ సారథ్యంలోని ఇండియన్ టీమే సిరీస్ గెలవగా.. తాజాగా మరోసారి ఆ విజయాన్ని రిపీట్ చేసింది. రెండో టెస్ట్‌లో ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో గెలిచి మూడు టెస్ట్‌ల సిరీస్‌లో 2-0 లీడ్ సాధించింది. ఫాలోఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్‌లో తీవ్రంగా ప్రతిఘటించినా.. ఇన్నింగ్స్ ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయింది శ్రీలంక. సెకండ్ ఇన్నింగ్స్‌లో లంక 386 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ కరుణరత్నె (141), మెండిస్ (110) సెంచరీలతో చెలరేగినా.. మిగతా బ్యాట్స్‌మెన్ విఫలమవడంతో లంకకు ఘోర ఓటమి తప్పలేదు. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా 5 వికెట్లు తీసుకున్నాడు. బ్యాట్‌తోనూ రాణించి 70 రన్స్ చేసిన జడ్డూ.. మ్యాచ్ మొత్తంలో 7 వికెట్లు తీయడం విశేషం. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అతనికే దక్కింది.

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్లకు 622 పరుగుల దగ్గర డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. పుజారా (133), రహానే (132) సెంచరీలు చేయగా.. రాహుల్, అశ్విన్, సాహాన, జడేజా హాఫ్ సెంచరీలు చేశారు. లంక తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకు ఆలౌటై ఫాలోఆన్ ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో అశ్విన్ 5 వికెట్లు తీయగా.. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా 5 వికెట్లు తీసుకున్నాడు. తొలి టెస్ట్‌ను కూడా నాలుగు రోజుల్లోనే ముగించిన భారత్.. రెండో టెస్ట్‌ను కూడా మరో రోజు మిగిలుండగానే చేజిక్కించుకుంది. కెప్టెన్‌గా విరాట్ కోహ్లికి ఇది వరుసగా 8వ టెస్ట్ సిరీస్ విజయం కావడం విశేషం.



# స్వయం వికాసానికి.. సరైన శిక్షణ

## జీడిమెట్లలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ శిబిరంలో విదేశీ ఉపాధ్యాయులు

కవాడిగూడ : స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందేందుకు విదేశం నుంచి ఉపాధ్యాయులు నగరానికి వచ్చారు. సౌదీ అరేబియాలోని దమ్మమ్ నగరం నుంచి వచ్చిన ఉపాధ్యాయులు జీడిమెట్లలోని కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత వారి దేశానికి వెళ్లి విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. గత నెల 31న ప్రారంభమైన శిబిరం ఈనెల 6న ముగియనుంది. 20 మంది ఉపాధ్యాయులు స్కౌట్స్ మాస్టర్లుగా, 24 మంది ఉపాధ్యాయినులు గైడ్స్ కెప్టెన్లుగా శిక్షణ తీసుకుంటున్నారు. స్కౌట్ మాస్టర్లు నలుగురు చొప్పున జట్టుగా ఏర్పడ్డారు. అడవి లాంటి ప్రదేశంలో జీవనం గడిపే తీరును తెలుసుకున్నారు. గుడారం, తాళ్లను ఉపయోగించి సభ్యులు గుడారం తయారుచేశారు. ఆకులతో ద్వారం కట్టుకున్నారు. ఎండు కర్రలను సేకరించి ఎవరికి వారే వంట చేసుకుంటున్నారు. చెప్పులు, బూట్లు పెట్టుకునేందుకు కర్రలతో షుస్టాండ్ తయారు చేసుకున్నారు. దుస్తులు శుభ్రం చేసుకునే ప్రదేశాన్ని సమకూర్చుకున్నారు. ప్రకృతి జీవనంలో ఎదురయ్యే సమస్యలు తెలుసుకోవడం, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాలను నేర్చుకుంటున్నారు. స్కౌట్స్ జట్టు ఒక్కో గుడారానికి అడవి జంతువుల పేర్లు పెట్టారు. ఆయా జంతువులు ఎలా అరుస్తాయో సాధన చేశారు. మహిళలకు సంబంధించిన గుడారాలకు పూల పేర్లను పెట్టారు. నాయకత్వ



లక్షణాలను శిక్షకులు బోధిస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేయడం, జబ్బుచేసిన వారిని ఆసుపత్రులకు తరలించడం నేర్చుకున్నారు. అడవి మార్గంలో, రహదారులపై ప్రమాదం జరిగినపుడు క్షతగాత్రులను తరలించేందుకు ఎలాంటి పరికరాలు ఉండవు.

# బోల్ట్‌కు షాకిచ్చిన గాట్లిన్

లండన్: ఫేర్‌వెల్ రేస్‌లో జమైకా చిరుత షాక్ తిన్నాడు. జస్టిన్ గాట్లిన్ స్టన్నింగ్ షో వరల్డ్ చాంపియన్ బోల్ట్‌ను బోల్తా కొట్టించింది. లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ వంద మీటర్ల ఈవెంట్‌లో అమెరికా స్ప్రింటర్ గాట్లిన్ విజేతగా నిలిచాడు. వివాదాస్పద కెరీర్‌తో ముందుకు సాగుతున్న గాట్లిన్ చిట్టచివరకు తన చిరకాల ప్రత్యర్థిపై ఈ విక్టరీతో పగ తీర్చుకున్నాడు. థ్రిల్లింగ్‌గా సాగిన రేస్‌లో బోల్ట్ కాంస్య పతకాన్ని మాత్రమే చేజిక్కించుకున్నాడు. అమెరికాకు చెందిన మరో స్టార్ అథ్లెట్ క్రిస్టియన్ కోల్‌మాన్ రెండవ స్థానంలో నిలిచాడు.

గతంలో డోపింగ్‌లో దొరికిన గాట్లిన్ రెండు సార్లు నిషేధం ఎదుర్కొన్నాడు. కానీ 35 ఏళ్ల స్ప్రింటర్ ఈసారి మాత్రం తన సత్తా చాటాడు. కీలకమైన ఫైనల్ రేసులో ఒలింపిక్ చాంపియన్ బోల్ట్‌కు అనూహ్యమైన షాక్ ఇచ్చాడు. గాట్లిన్ కేవలం 9.92 సెకన్లలో రేస్‌ను ఫినిష్ చేశాడు. కోల్‌మాన్ 9.94 సెకన్లు, బోల్ట్ 9.95 సెకన్లలో ఈవెంట్‌ను కంప్లీట్ చేశారు. ఫైనల్ రేసు కోసం బోల్ట్ తీవ్రంగానే క ృషి చేశాడు. ఫిట్‌నెస్, ఫామ్ కోసం తెగ ఇబ్బందిపడ్డ బోల్ట్.. అయినా ఫైనల్లో ఫేవరేట్‌గా నే బరిలోకి దిగాడు.

హండ్రెడ్ మీటర్ల ఈవెంట్‌లో 20వ గోల్డ్ మెడల్ కొట్టాలన్న బోల్ట్ ఆశకు గాట్లిన్ బ్రేక్ వేశాడు. 2004లో గాట్లిన్ 100మీ ఒలింపిక్ చాంపియన్‌గా నిలిచాడు. అయితే 2006లో డోపింగ్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలడంతో గాట్లిన్ నిషేధం ఎదుర్కోవాల్సి వచ్చింది.

### గాట్లిన్ వివాదాలకి చుట్టం..

ట్రాక్‌పై దశాబ్దానికిపైగా 100.మీ రేసులో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించిన జమైకా స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్‌ని ఓడించి అమెరికా స్ప్రింటర్ జస్టిన్ గాట్లిన్ నయా చరిత్ర లిఖించాడు. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి జరిగిన ఐఏఏఎఫ్ ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 100.మీ రేసులో మూడు సెకన్ల తేడాతో బోల్ట్ నుంచి స్వర్ణం ఎగరేసుకుపోయాడు గాట్లిన్. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో బంగారు పతకం గెలిచి వెలుగులోకి వచ్చిన గాట్లిన్.. తర్వాత ఏడాదే వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లోనూ పసిడితో ట్రాక్‌పై దూసుకెళ్లాడు. దీంతో అతనికి ఇక తిరుగులేదని అంతా భావించారు.

కెరీర్‌లో అత్యుత్తమంగా రాణిస్తున్న సమయంలో నిషేధిత ఉత్ప్రేరకాలు వాడుతున్నాడనే ఆరోపణలతో అతనిపై ఏడాది నిషేధం పడింది. అయితే.. ఈ వివాదం నుంచి త్వరగానే గాట్లిన్ కోలుకున్నా.. 2006లో మళ్లీ అవే ఆరోపణలతో నాలుగేళ్ల పాటు నిషేధం విధించారు. వాస్తవంగా ఎనిమిదేళ్లు విధించినా.. అతని ప్రదర్శనని దృష్టిలో ఉంచుకుని నాలుగేళ్లు తగ్గించారు. ఈ నిషేధం ముగిసేలోపే ఉసేన్ బోల్ట్ ట్రాక్‌పై తిరుగులేని స్థితికి వచ్చేశాడు. అతని పోటీ తట్టుకోలేక.. ప్రపంచ వేదికలపై గాట్లిన్ రజతం, కాంస్య పతకాలకే కొన్నేళ్లపాటు పరిమితమయ్యాడు. కానీ.. ఆఖరి రేసు కావడంతో 30 ఏళ్ల



బోల్ట్‌పై ఒత్తిడి కనిపించేదేమో.. 35 ఏళ్ల గాట్లిన్ ఇదే అవకాశంగా ట్రాక్‌పై చెలరేగిపోయాడు.

ఫైనల్లో గాట్లిన్ 100.మీ పరుగును 9.92 సెకన్లలో పూర్తి చేసి నయా ఛాంపియన్‌గా అవతరించాడు. రెండో స్థానంలో కూడా అమెరికా స్ప్రింటర్ కోలెమాన్ 9.94 సెకన్లతో రజత పతకం సొంతం చేసుకోగా.. ట్రాక్‌పై చివరి రేసులో బోల్ట్ 9.95 సెకన్లతో కాంస్యానికే పరిమితమయ్యాడు. రేసు అనంతరం నా పని పూర్తయింది అని గాట్లిన్ చెప్పడం అతని చిరకాల వాంఛకి నిదర్శనం. విజేతగా నిలిచిన తర్వాత.. బోల్ట్‌కి తనదైన శైలిలో ట్రాక్‌పై గౌరవ వందనం చేసి అభిమానుల మనసు గెలిచాడు గాట్లిన్.

# అతని బ్యాటింగ్ అద్భుతం'



కొలంబో: భారత్ తో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక తన మొదటి ఇన్నింగ్స్ లో 183 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ధాటికి లంకేయులు కనీసం రెండొందల పరుగుల మార్కును కూడా చేరకుండానే కుప్పకూలారు. అయితే ఆపై ఫాలో ఆన్ ఆరంభించిన లంకకు కుశాల్ మెండిస్-దిముత్ కరుణరత్నేలు సుదీర్ఘంగా క్రీజ్ లో నిలబడి 191 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. ఈ క్రమంలోనే మెండిస్ శతకంతో రాణించాడు.

రెండో ఇన్నింగ్స్ లో మెండిస్ ఆడిన కీలక ఇన్నింగ్స్ పై అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. 'నిన్నటి ఆటలో మేము రెండోసారి బౌలింగ్ చేసేటప్పుడు బంతులు ఎడ్జ్‌లు తీసుకునే విధంగా బంతులు సంధించాం. నాతో పాటు జడేజా కూడా అదే తరహాలో బౌలింగ్ లో చేశాడు. కాకపోతే మెండిస్ అద్భుతమైన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నాడు. చాలా నిలకడగా బ్యాటింగ్ చేసి మాకు పరీక్షగా నిలిచాడు. శ్రీలంక గాడిలో పడటంలో మొత్తం క్రెడిట్ అంతా మెండిస్ దే'అని అశ్విన్ పేర్కొన్నాడు.అయితే ఈ వికెట్ చాలా స్లోగా ఉండటం వల్ల లంక వికెట్లను తీయడానికి ఎక్కువ శ్రమించకతప్పదనే అభిప్రాయాన్ని అశ్విన్ వ్యక్తం చేశాడు.

# త్వరలో 5 వేల కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ



రెజి మెంటల్‌బజార్ : హైదరాబాద్ నగరంలో 5 వేల పోలీసు కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటి భర్తీకి త్వరలో నోటిఫికేన్ వెలువడుతుందని పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. యువకులు ఈ అవకాశం వినియోగించుకుని పట్టుదలతో కష్టపడితే ఉద్యోగం సాధిస్తారని అన్నారు. ఉత్తరమండలం పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నిర్వహిస్తున్న చేయూత శిక్షణ ప్రారంభ కార్యక్రమాన్ని హరిహరకళాభవన్‌లో నిర్వహించారు. దీనికి హాజరైన మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి యువత పోలీసు ఉద్యోగాలు పొందేలా ఈ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మంగళ్‌హాట్ పోలీసులు అందించిన శిక్షణతో 252 మంది ఉద్యోగాలు సాధించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో డీసీపీ సుమతి, భాగ్యకిరణ్, మురళీధరన్, బేగంపేట, గోపాలపురం ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.






VIJAYABHANU - Hyderabad
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com